గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 330 * హైద్రాబాదు 17—12—1963 మంగళవారం * 4 పేజీలు 7 నయాపైసలు

1964 సం॥ "దాచేపల్లి డైరీలు"
లాయర్స్: రు. 5-00
కోర్టు (సీనియర్): రు. 4-50
కోర్టు జూనియర్: రు. 3-00
ఇందులో ఇంగ్లీషులో ప్రిమియర్, జూనియర్ ప్రిమియర్, సెమీ, టెమ్, టెమో, లిటిల్ ఎంగేజ్‌మెంట్స్ మొదలగు రకములలో కలవు.
వివరాలకు: దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్స్
సికింద్రాబాద్, హైద్రాబాద్, వరంగల్.

అవినీతినిర్మూలనకు కేంద్ర అప్రమత్తతా సంఘం ఏర్పాటు

పార్లమెంటులో హోంమంత్రి శ్రీ నందా ప్రకటన

చీఫ్ జస్టిస్ శ్రీ బి. పి. సిన్హా కమీషనర్ గా నియామకం

న్యూఢిల్లీ, డిసెం 16

ప్రభుత్వోద్యోగులు అక్రమంగా ప్రవర్తించారనీ లేదా అవినీతి విధానం అవలంబించారని అనుమానింప బడ్డ లేదా ఆరోపించబడ్డ వ్యవహారాలను విచారించడానికిగాను కేంద్ర అప్రమత్తతా సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించుకుందని హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు పార్లమెంటులో ప్రకటించారు.

పదవీ విరమణ తర్వాత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా కేంద్ర అప్రమత్తతా సంఘం కమీషనర్‌గా నియమింపబడనున్నట్టు తెలుస్తున్నది. ఫిబ్రవరి 1 నుండి ప్రధాన న్యాయమూర్తి పదవి జస్టిస్ గజేంద్ర గడ్కర్ స్వీకరించనున్నారు. కమీషనర్‌గా శ్రీ సిన్హా నియామకంపై అధికార ప్రకటన త్వరలో వెలువడగలదని భావించబడుతున్నది.

పూంచ్ ప్రమాదం:

విద్రోహచర్య కాదని విచారణ సంఘం తీర్పు

న్యూఢిల్లీ, డిసెం 16

నవంబరు మాసంలో పూంచ్ సమీపాన జరిగిన హెలికాప్టరు ప్రమాదానికి ఏదో విద్రోహం కారణమనుకొనే అవకాశంలేదని పర్యాటక సంఘం పేర్కొన్నది.

ప్రమాదానికిముందునకలైనహెలికాప్టరు శిథిలాలన్నీ కొద్ది ప్రాంతంలోనే దగ్గిర దగ్గిరగాపడి ఉన్నందున, అవి అన్నివైపుల చెల్లాచెదరుగా అక్కడక్కడ దూరదూరంగా పడక పోవడం వలన దర్యాప్తు జరిపిన వారు ఈ అభిప్రాయానికి వచ్చారు.

నవంబరు 22న దురుగురు ఉన్నత సైనికాధికారులు, హెలికాప్టరు పైలట్ దుర్మరణానికి కారణమైన ఈ ప్రమాదం టెలిఫోన్ తీగలకు హెలికాప్టరు తగులటం వలననే జరిగిందని ఈ విచారణ సంఘం అభిప్రాయపడింది. ఈ సమాచారం నేడు లోకసభలో శ్రీమతి గాంధీ ముఖర్జీ ప్రశ్నకు సమాధానంలో వెల్లడైంది.

సింహళం, రష్యా ప్రధానమంత్రులకు భారత్ ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెం 16

సోవియట్ యూనియన్, మరియు సింహళం ప్రధానమంత్రులను భారత దేశం పర్యటించవలసిందిగా ప్రభుత్వం ఆహ్వానించినదని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ ధృవపరిచారు.

సోవియట్ ప్రధాని తమ ఆహ్వానాన్ని ఆమోదించారనీ, అయితే ఇంకా తేదీలు నిర్ణయించబడలేదనీ ప్రధాని లిఖితపూర్వక సమాధానంలో శ్రీ సిద్ధేశ్వర్ ప్రసాద్‌కు తెలియజేశారు.

ఇంతవరకు సింహళం ప్రధానమంత్రి నుండి ఎట్టిసమాధానమూ రాలేదని అన్నారు.

టెక్‌చంద్ కమిటీ నివేదిక ఈ నెలలో సమర్పించే సూచన

లోకసభలో శ్రీ పట్టాభిరామన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 16

మద్యనిషేధాన్ని మరింత సమర్థవంతంగా అమలు జరిపేందుకు తీసుకొనవలసిన చర్యలను గురించి పరిశీలనలు జరిపేందుకై ప్రభుత్వము నియమించిన టెక్‌చంద్ కమిటీ ఈ నెలలోనే తన ప్రాథమిక నివేదికను సమర్పించనున్నది.

కార్మిక ప్రణాళిక శాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ నేడు లోకసభలో శ్రీ భగవత్ జా ఆజాద్‌కు యిచ్చిన సమాధానంలో ఈ విషయం వెల్లడించారు.

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ నాయక్ తమ రాష్ట్రంలో మద్య నిషేధ విధానంలో మార్పులు రాగలవని ప్రకటించటం రానున్న ఈ నివేదికకు అనుగుణ్యంగానేనా అని శ్రీ హెచ్.వి. కామత్ అడుగగా "ముఖ్యమంత్రి ప్రకటన చేయలేదని కానీ, ఆ తరువాత దానికి మరొక సవరణ ఇవ్వలేదని కాని" నేను అనటంలేదని శ్రీ పట్టాభిరామన్ సమాధానము ఇచ్చారు.

పశ్చిమప్రాంతీయ విద్యుచ్ఛక్తి మండలి

త్రిరాష్ట్ర మంత్రుల సమావేశంలో పరిశీలన

హైద్రాబాదు, డిసెం 16

మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఒక పశ్చిమప్రాంతీయ విద్యుచ్ఛక్తి మండలి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను పరిశీలించడానికి కేంద్రనీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డా॥ కె.ఎల్. రావు అధ్యక్షతన నేటి ఉదయం అంతరరాష్ట్రీయ మంత్రులస్థాయిసమావేశం ఇక్కడ జరిగింది.

ఆ మూడు ప్రభుత్వాల నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల కార్యదర్శులు కూడా రెండుగంటల పాటు జరిగిన ఈ సమావేశానికి హాజరైనారు. కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి కమీషన్ సభ్యుడు శ్రీ కె.పి.ఎస్.నాయర్, మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ భట్, టాటా, అణుశక్తి సంస్థ ప్రతినిధులుకూడా హాజరైనారు.

సమితిలో జాంజిబార్ కెన్యాలకు సభ్యత్వం

భద్రతామండలి ఆమోదం

ఐక్యరాజ్యసమితి, డిసెం 16

జాంజిబార్, కెన్యాలకు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం కల్పించడానికి భద్రతామండలి నేడు ఏకగ్రీవంగా ఆమోదించినది.

రాష్ట్ర మంత్రి వర్గంలో కొన్ని శాఖల పునర్విభజన

హైద్రాబాదు, డిసెం 16

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తాను నిర్వహిస్తున్న శాఖలను కొన్నింటిని ఇతర మంత్రులకు బదిలీచేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

తీరిక చేసుకొని, జిల్లాలలో ఎక్కువగా పర్యటించి ప్రజల ఇబ్బందులను తెలుసుకొనేందుకు వీలుగా తను ప్రస్తుతం నిర్వహించే శాఖలను కొన్నింటిని వదులుకోవాలనుకొంటున్నట్టు ఇటీవల జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో కూడా ముఖ్యమంత్రి సూచించారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ప్రస్తుతం పర్యటనలోఉన్న రాష్ట్రాల గవర్నర్ రాజధానికి చేరినతర్వాత తమ ఈ మార్పులపై అధికార ప్రకటన జరగవచ్చునని భావిస్తున్నారు.

హోం శాఖ శ్రీ మీర్ అహ్మద్ అలీ ఖాన్‌కు అప్పగించి ప్రస్తుతం ఆయన నిర్వహించేశాఖలను శ్రీ పి. సుబ్బారెడ్డికి ఇవ్వవచ్చుననీ, భారీ పరిశ్రమలను పరిశ్రమలశాఖా మంత్రి డాక్టరు లక్ష్మీనరసయ్యకు మార్చవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

భారీ పరిశ్రమలు, హోం శాఖ రెండూ ప్రస్తుతం ముఖ్యమంత్రే నిర్వహిస్తున్నారు.

3 శాసన సభ నియోజకవర్గాలలో త్వరలో ఉపఎన్నికలు

హైద్రాబాదు, డిసెం 16

ఒకటి, రెండు నెలల్లో రాష్ట్ర అసెంబ్లీకి 3 నియోజకవర్గాలలో ఉపఎన్నికలు జరుగనున్నవి. కాంగ్రెస్ శాసన సభ్యుడు చెన్నుపాటి రామకోటయ్య మరణంవల్ల ఒక ఖాళీ ఏర్పడగా మిగతా రెండు నియోజకవర్గాలలో ట్రిబ్యూనల్ తీర్పు ఫలితంగా ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి, యు. డి. యస్. సభ్యుడు అమరనాథ్ రెడ్డి తమ సీట్లు కోల్పోవడంవల్ల ఖాళీ ఏర్పడింది.

పోలీస్ కానిస్టేబుల్ దుర్మరణం

ఖమ్మం రైలుస్టేషన్ సమీపాన సంఘటన

హైద్రాబాద్, డిసెం 16

సాయుధ పోలీసు దళానికి చెందిన గురువులు అనునొక కానిస్టేబుల్ మొన్న గురువారం డ్యూటీనుండితిరిగి వస్తుండగా, రైలుపెట్టె మెట్టుతగిలి రాళ్ళపై పడటాన బలిమైన గాయాలు తగిలి మరణించాడు.

ఖమ్మం స్టేషన్ సమీపాన ఇతడు రైలుకట్టవెంట సైకిల్ పైపోతుండగా ఈ సంఘటన జరిగింది.

భువనేశ్వర్ కాంగ్రెసు సమావేశంలో కామరాజ్ తమిళప్రసంగం

మద్రాస్, డిసెం 16

భారతజాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ కె. కామరాజ్ భువనేశ్వర్‌లో జరిగే కాంగ్రెస్ మహాసభలో తమిళంలో తమ అధ్యక్షోపన్యాసాన్ని చేస్తారు. తమిళంలో అధ్యక్షోపన్యాసంచేయడం ఇదే ప్రథమం.

తన ఉపన్యాసం తయ్యారవుతున్నదని శ్రీ కామరాజ్ విలేఖరులకు చెప్పారు

రాడార్ పరికరాలు ఇవ్వడానికి అమెరికా సమ్మతి

రక్షణ మంత్రి ధృవీకరణ

న్యూఢిల్లీ, డిసెం 16

భారత దేశానికి రాడారుపరికరాలు సహాయం చేసేందుకు అమెరికా ప్రభుత్వం అంగీకరించిన మాట వాస్తవమేనని రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ నేడు లోకసభలో ఒక సభ్యునికిచ్చిన లిఖిత సమాధానంలో తెలియజేశారు. మిగతా వివరాలు తెలుపడానికి మంత్రి నిరాకరించారు.

భారతగస్తీదళాలపై మళ్లీ కాల్పులు

షిల్లాంగ్, డిసెంబరు 16

లోఖాచెరో సమీపాన ఖాసీ, జయంతియా కొండల సరిహద్దుపై భారత గస్తీదళాలపై తూర్పు పాకిస్తాను దళాలు తిరిగి కాల్పులు కొనసాగించాయి.

నిన్న రెండు గంటల పాటు కాల్పులు విరమించి నేడు తిరిగి (ఎనిమిదవరోజు) పాకిస్థాన్ దళాలు కొనసాగించాయి.

భారత సరిహద్దుపైగల అగ్రశ్రేణి చౌకీవద్దకు ఒక భారతీయ దళము రేషనులు కొనిపోతుండగా పాకిస్థానీ దళాలు వారిపై కాల్పులు జరిపాయి. ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం ఏదైనా జరిగినట్టు ఇంతవరకు తెలియరాలేదని ఇక్కడికి అందుతున్న అధికారవార్తలు తెలియరాలేదు.

నిన్న ఉదయం పాకిస్తాన్ దళాలు దాదాపు రెండు గంటల పాటు కాల్పులు నిలిపువేశాయి. కానీ గత రాత్రిఅంతా మరియు నేటి ఉదయమూ కాల్పుల పునః ప్రారంభించాయి: నేటి రాత్రివరకూ కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయని అధికార సమాచారం తెలుపుతున్నది.

అస్సాం, తూర్పు పాకిస్తాన్ మండల కమాండర్ల మధ్య కుదిరిన ఒప్పందం ఫలితంగా నిన్న కరీంగంజ్ సరిహద్దుపై ఉదయం నుండి కాల్పులు నిలిపివేయడ్డాయి. కాని తూర్పు పాకిస్తాన్ దళాలు యుద్ధ సంబంధమైన ప్రయత్నాలు చేస్తున్న దృష్ట్యా సరిహద్దుపై ఇట్టి అస్వస్థమైన స్థితి నెలకొన్నదని అస్సాం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

డిసెం 20న గోవా ప్రభుత్వము ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెం 16

గోవా, డామన్, డయ్యూ నూతన ప్రభుత్వానికి డిసెంబరు 20నఉపరాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుసేన్ ప్రారంభోత్సవం చేస్తారని తెలుస్తున్నది.

రాజస్థాన్‌లో అణు విద్యుత్కేంద్రం

కెనడా, ఇండియాల మధ్య సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

రాజస్థాన్‌లో రాణాప్రతాప్ సాగర వద్ద 200 మెగావాట్ల అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు భారత, కెనడా దేశాల మధ్య రెండు ఒప్పందాలపయి నేడు సంతకాలు జరిగినవి.

శ్రీ అక్కినేని సన్మాన సంఘ తొలి సమావేశం

హైద్రాబాదు, డిసెం 16

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సన్మానసంఘ తొలిసమావేశం రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నివాసగృహములో నిన్న జరిగింది.

నగరంలోని ప్రముఖ వ్యక్తులను, సాహితీసాంస్కృతిక సంస్థలను కలిసిన తరువాత ఆహ్వానసంఘాన్ని ఏర్పరచి ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనవలయునని ఈ సమావేశములో నిర్ణయించారు.

సన్మానానికి ఏర్పాట్లన్నీ పెద్ద ఎత్తున జరగాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ఉపన్యాసంలో పేర్కొన్నారు. స్థానిక ప్రముఖులు శ్రీయుతులు టి. అంజయ్య, యం. యం. హాషిమ్, కొమ్మూరు సీతయ్యగుప్త, మొదలగువారు ఈ కార్యక్రమం దిగ్విజయ నిర్వహణకు సంపూర్ణ సహకారం ఇవగల్వమని వాగ్దానం చేశారు.

కొన్ని వస్తువుల ధరల పైకంట్రోళ్ల తొలగింపు

దేశ ఆర్థిక పరిస్థితిపై ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 16

పదహారు సరుకుల ధరలపై ప్రస్తుతంగల కంట్రోళ్లను రద్దు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినదని ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నేడు లోకసభలో తెలిపారు.

ఈ సరుకులు రాయాన్ దారం, పాడుగు పింజానార, కాస్టిక్ సోడా, సోడా ఆష్, హైడ్రో క్లోరైడ్ ఆసిడ్, క్లోరిన్, కాల్షియం కార్బైడ్, బ్లీచింగ్ పౌడర్, చిలీన్ నైట్రేట్, ముస్కట్ పొటాష్, సల్ఫేట్ పొటాష్, వాషింగ్ సోడా, పైర్లు, ట్యూబులు, షీట్ గ్లాస్, పేపరుబోర్డు, సహజరబ్బరు.

దేశ ఆర్థిక పరిస్థితిపై ప్రకటన చేస్తూ శ్రీ కృష్ణమాచారి లైసెన్సింగుకు మినహాయింపు పరిమితి రు. 10 లక్షల నుండి రు. 25 లక్షలకు పెంచబడగలదన్నారు యంత్రసామగ్రికై కంట్రోలు మినహాయింపు పరిమితి రు. 10 లక్షల నుండి రు. 25 లక్షలకు పెంచబడుతుందన్నారు.

ఎమర్జెన్సీ రిస్క్స్ ఇన్స్యూరెన్స్ పథకంకింద 1994 జనవరి, మార్చి కాలంలో ప్రీమియములు వసూలు చేయబడవని ఈస్కీముకింద ప్రభుత్వం ఇదివరకే తగినంత వసూలు చేసిందని ఐనా ఈ ఇన్స్యూరెన్స్ స్కీము దేశానికి ఏర్పడిన దురాక్రమణ ప్రమాదం తొలగిపోయేవరకు ఉండగలదని ఆర్థిక మంత్రి వివరించారు.

విదేశీ మారక ద్రవ్యపరిస్థితి బిగువుగానే ఉండగలదని ఎగుమతుల పెంపుదలపై ప్రభుత్వంఇస్తున్న సౌకర్యాలు కొన్ని దుర్వినియోగం చేయబడినా ఎగుమతుల పెంపు కృషి కొనసాగింపబడుతుందని ఆర్థికమంత్రి తెలిపారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో బడ్జెటుకొరత రు. 181 కోట్లని అంచనా వేయబడిన దానికన్నా తక్కువే ఉంటుందని ఐనా క్రితం సంవత్సరం కొరతకన్నా ఎక్కువేనని ఆర్థికమంత్రి అన్నారు.

ధరల పరిస్థితి

ధరల పరిస్థితిని వివరిస్తూ బియ్యము పంచదార ధరలు పెరుగుదలలో ఉన్నాయని మంచిల పరిస్థితి అభివృద్ధి అవుతుండటం ఎక్కువ ధాన్యం సేకరణకు తీసుకొంటున్న చర్యలు, రోకు వ్యాపారాన్ని క్రమబద్ధం చేస్తుండటము వల్ల ఈ ధరల తగు విధంగా కంట్రోలు చేయవచ్చని ఆర్థికమంత్రి ఆశించారు. ప్రజలు సరుకులు పొదుపుగా వాడుకోవాలన్నారు. కీలక పరిశ్రమలపై పెట్టుబడిపెరగాలనిజీవితావసర వస్తువులు, పత్తి వస్త్రాలుపంచదారఉత్పత్తి పెరగాలని కృష్ణమాచారి కోరారు. వర్తమాన సంవత్సరము కన్నా రానున్న సంవత్సరంలో రాష్ట్రాలకు కేంద్రము ఎక్కువ సహాయాన్ని ఇవ్వగలదని తెలిపారు వీరు.

పన్నుల ఎగవేత

ప్రభుత్వం తన ఆర్థిక విధానాలలో ప్రధానముగా ఎదుర్కొంటున్నసమస్య పన్నుల ఎగవేత అని. పన్ను ఎగవేతదారులపై గట్టి చర్యల తీసుకొనడం అవసరమవుతున్నదన్నారు, పన్ను ఎగవేత దారుల వల్ల ఈ భారం అన్ని వర్గాలపై తగు రీతిన పంపకం కాక క్రింది వర్గాలపై ఆర్థికభారం పెరిగే అవకాశం ఉన్నదన్నారు ఆర్థికమంత్రి.

పిల్లాంగ్‌లోని పాక్ హైకమీషన్ మూసివేయమనడంలేదు: నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెం 16

డిసెం 14 నుండి రాజషాహిలోని భారత అసిస్టెంట్ హైకమీషన్ మూసివేయబడినప్పటికీ, షిలాంగ్‌లోని పాకిస్థాన్ అసిస్టెంటు హైకమీషన్‌ను మూసివేయవలసిందిగా ప్రస్తుతానికి భారత ప్రభుత్వం పాకిస్థాన్‌ను కోరడంలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో చెప్పారు.

రాజషాహిలో భారత హైకమీషన్ మూసివేయబడిందా అని మరియు షిల్లాంగ్‌లోని పాక్ హైకమీషన్‌ను మూసివేయవలసిందిగా పాకిస్థాన్‌ను అడిగినదా అని శ్రీ హేం బారువా అడుగగా ప్రధాన మంత్రి పై ప్రకటన చేశారు.

రాజషాహిలోని భారత కార్యాలయం 14 వ తేదీ నుండి మూసివేయబడి ఉందనీ, అక్కడ ఉన్నట్టి వివిధ పుస్తకాలు, కాగితాలు ఢాకాకు లేదా కలకత్తాకు తరలించబడుతున్నాయని చెప్పారు ప్రధాని.

"అయితే షిల్లాంగ్‌లోని పాకిస్థాన్ అసిస్టెంట్ హైకమీషన్‌ను అప్పుడే మనం మూసివేయడం లేదు. అంటనే మూసివేయరాదని మేము నిర్ణయించుకున్నాం.

ఒక నిర్ణయం తైకొనేముందు సంభవించే పరిణామాలను వేచిచూడవలసి ఉంది" అని అన్నారు ప్రధాని.

ఈ విషయమై భారత - పాకిస్థాన్ ప్రభుత్వాల మధ్య జరిగిన లేఖలను ప్రధాన మంత్రి సభ ముందు ఉంచారు.

డిసెంబరు 4 వ తేదీన పాకిస్థాన్‌కు భారత హైకమీషన్ ఇచ్చిన సమాధానంలో రాజషాహిలోని భారత అసిస్టెంట్ హైకమీషనరు కార్యాలయాన్ని మూసివేయాలన్న తన డిమాండును పాకిస్థాన్ ప్రభుత్వం పునరాలోచించుకోగలదని, తద్వారా ఉద్రిక్తతలను సడలించడానికి సహకరించగలదన్న ఆశాభావం వ్యక్తపరచబడింది.

పాక్ ఆరోపణ

1953 లో రాజషాహిలో భారత అసిస్టెంట్ హైకమీషన్ స్థాపితమైన పట్టినుండీ గూఢచారి, చర్యలకు, పాకిస్థాన్ భద్రతకు భంగకరమైన కార్యకలాపాలకు కేంద్రంగా పనిచేసిందని, నవంబరు 27 వ తేదీన పాకిస్థాన్ వారిచిన లేఖలో ఆరోపించబడింది.

అట్టి నిరాధారమైన ఆరోపణలను ఖండిస్తూ, ఆక్షేపిస్తూ భారత ప్రభుత్వం ఈ క్రింది విధంగా తెలియజేసింది.

"రాజషాహిలోని తమ కార్యాలయానికి చెందిన ఏ సభ్యుడూ ఎప్పుడూ అట్టి (అరోపించబడ్డట్టి) కార్యకలాపాలలో పాల్గొనలేదు. అంతేకాకుండా గూఢచారి కార్యకలాపాలకు కేంద్రంగా పనిచేయలేదు. స్థాపితమై పదేళ్ళు అయినప్పటికీ, ఆ కాలంలో ఈ విషయమై ఎటువంటి కితీసుకరాకుండా ఇప్పుడు ఆ కమీషన్ పనికి సంబంధించి పాకిస్థాన్ ప్రభుత్వం తీవ్రమైన ఆరోపణలు చేయడం అమర్యాదాకరమని భారత ప్రభుత్వం భావిస్తున్నది.

లోగడ చేసిన ఆరోపణలనే తిరిగి పేర్కొంటూ పాకిస్థాన్ ప్రభుత్వం డిసెంబరు 7 వ తేదీన వ్రాసిన పత్రంలో తమ ఆరోపణల సహేతుకతను నిరూపించుకోవడానికి తగు సాక్ష్యం తమ వద్ద ఉందని పేర్కొన్నది. అందువల్లనే తమ ప్రభుత్వం ఆ కార్యాలయాన్ని మూసివేయాలని అడగడానికి మినహా రోమ ప్రత్యామ్నాయ మార్గం తెలుండినదని ఆ లేఖ పేర్కొంటున్నది.

పోచారం సర్పంచ్ ఇంట్లో రూ. 15 వేల నగల దోపిడి

సాయుధ దుండగుల ఘాతుక చర్య

నిజామాబాదు, డిసెం 16

బోధన్ తాలూకాకు చెందిన పోచారం గ్రామ సర్పంచ్ శ్రీ కృష్ణారెడ్డి ఇంట్లో మొన్న శుక్రవారంరాత్రి దొంగలుపడి రు. 1540 విలువగల ఆభరణాలను దోచుకొపోయినారని తెలుస్తున్నది.

సాయుధులైన బందిపోటు దొంగలు తుపాకి పేల్చి ప్రజలను బెదిరించి చెదరగొట్టి గ్రామంలో ప్రవేశించారనీ, సర్పంచ్ ఇంట్లో దోపిడి చేసిన తర్వాత ఉపసర్పంచ్ ఇంట్లో వెలికితే ఎత్తుకపోవడానికి వారికేమీ దొరకలేదు.

ఇంతలో గ్రామస్థులు గుంపుగూడటంచూచి, పట్టుకొంటారనే భయంతో ఈ బందిపోటు దొంగలు పలాయనంచిత్తగించినట్లుతెలుస్తున్నది. పోలీసులు ఈ ప్రాంతంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

మంథెన మహాదేవపురాలలో డాక్టర్లు లేనితాలూకాలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

మంథెన, డిసెం 16

ఈ తాలూకాలో, మంథెనలోను, మహాదేవపురంలోను ప్రభుత్వ దవాఖానాలు, ముత్తారంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ఉన్నప్పటికీ, దేనిలోనూ డాక్టరు లేడు.

ఇటీవల మంథెనలో ఉండిన డాక్టరును, కంపౌండరును ముత్తారపు ఆరోగ్య కేంద్రానికి ట్రాన్స్‌ఫరు చేయడం జరిగింది. దీనిపై డాక్టరు సెలవు పెట్టి వెళ్ళిపోయారు. అప్పటి నుండి మంథెన గవర్నమెంటు ఆసుపత్రిలో సుమారు నెల రోజులకంటే యెక్కువ కాలం నుండి డాక్టరు లేడు. పెద్దపల్లిలో ఉన్న డాక్టరే ఇక్కడి హాస్పిటల్‌కుఇన్చార్జిగా నియమింపబడ్డారు. అయినప్పటికీ సుమారు 100 మైళ్ళకు పైగా విస్తీర్ణంగల ఈ తాలూకాలో, ప్రజావసరాలను తీర్చేందుకు, ఒక డాక్టరుపైతం లేని దుస్థితి ఏర్పడింది.

ఈ మధ్య ఈ తాలూకాలోని మేడిగడ్డ గ్రామంలో జరిగిన కొట్లాటలో ఒక వ్యక్తి తలపై బలత్తగిలి, తీవ్రముగా గాయపడిన సందర్భములో 12 మైళ్ళ దూరాన నున్న మహాదేవపురం పోలీసువారికి తెలుపుకోగా, వారు మహాదేవ పురపు గవర్నమెంటు ఆసుపత్రిలో డాక్టరు లేనందున, అతనిని వరంగల్ జిల్లాలోని పరకాలతాలూకా ప్రభుత్వాసుపత్రికి పంపే యేర్పాటు చేశారు. కాని వేరే జిల్లాలోని అసుపత్రికి రాకపోకల సౌకర్యం, లేనందువల్ల ఆ వ్యక్తి 44 మైళ్ళు ప్రయాణం చేసి మంథెన కోర్టుకు వచ్చారు. కాని యిక్కడ కూడా ప్రభుత్వాసుపత్రిలో డాక్టరు లేనందున ఈ ఆసుపత్రికి ఇన్‌ఛార్జిగా ఉన్న పెద్దపల్లి దవాఖానాకు పోవాల్సి వచ్చింది. ఈవిధంగా మొత్తం తాలూకాలో డాక్టరు లేక ప్రజలు యెదుర్కొంటున్న యిబ్బందులు ఊహించుకోవచ్చు.

ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

కొన్నేండ్ల ప్రజల ప్రయత్నాల ఫలితంగా మంథెన పంచాయతీ సమితి పథాన, ముత్తారం గ్రామంలో ఒక

[చివర పేజీ చూడుడు]

ఉన్నత విద్యా ప్రమాణాలకు దశాంశ కార్యక్రమము

శ్రీ సి. సోమసుందరం సూచన

హైదరాబాదు, డిసెం 16

జమ్మిస్తాన్‌పుర ప్రభుత్వోన్నత పాఠశాలలో డిసెంబరు 13 న జరిగిన ఉపాధ్యాయ సమావేశమందు బల్దా విద్యాశాఖాధికారి శ్రీ సి. సోమసుందరము ప్రసంగిస్తూ, పాఠశాలల ఉన్నతవిద్యా ప్రమాణాలు పెలకొల్పడానికి పది ప్రధాన సూచనలు కావించారు. స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యమున జరిగిన యీ సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి.వి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. తరగతి గదిలో అభ్యాసాత్మకమైన కృషి, ఉన్నత తరగతుల విషయాలు ఒకే ఉపాధ్యాయుడుబోధించడం, బోధనా విషయంలో పరిపూర్ణత్వ సాధనా, అన్ని బోధనా విషయములలో విజ్ఞాన సేకరణ, చిత్రలేఖనము, సాంకేతికపనుల కత్యంత ప్రాముఖ్యము, ప్రాథమిక పనిపట్ల వ్యక్తిగత శ్రద్ధ, ఫలప్రదమైన ఇంగ్లీషు బోధనకు పథకం. బోధకుల మధ్య సన్నిహితత్వము, పాఠశాలలో హెచ్. ఎస్. సి. విద్యార్థులకు ప్రత్యేక పఠనా సౌకర్యాలు, ఉపాధ్యాయులచే రొటేషన్ పద్ధతిని పర్యవేక్షణ, విద్యాశాఖాధికారి యిచ్చిన ముఖ్యసూచనలు. పాఠశాల స్థాయిని, ఉపాధ్యాయుల మధ్య సామరస్య సహకారములను ప్రత్యేకంగా శ్రీ సి. సోమసుందరము అభినందించారు. ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ టి. సుదర్శన్ వందన సమర్పణం కావించారు.

కావలెను

గృహ నిర్మాణములో అనుభవము గల మేస్త్రీలు, ఓవర్సీర్లు, సూపర్‌వైజర్లు,- లారీ డ్రైవర్లు, పైపిస్టు, పూర్తి వివరములతో, "దుర్గా రాం ప్రసాదు, 501 ఊ బి లీ హిల్స్, హైదరాబాదు-4" నకు దరఖాస్తులు పంపవలెను.

బెణుకు నొప్పిని పోగొట్టుకోండి ఇదుగో అమృతాంజనము



అమృతాంజన్ అతిశీఘ్రంగా ఆమోఘంగా నివారణను కల్గిస్తూందంటే అందులో శమనాన్ని కల్గించే 10 రకాల ఔషధాలు కలసి ఉన్నాయి. నొప్పులకు గా ఉపయోగించవచ్చు కాబట్టి ఒకే సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ళు ప్రసిద్ధి పొందిన నమ్మకమైన ఇంటి మందు తండల నొప్పులకు, తలనొప్పికి, గుండె జలుబు ఇతర నొప్పులు, జలుబులు బాధలకు అమోఘమైనది.

గాలిమార్పు సంసార తాపత్రయాలు నొప్పులు, జలుబులు ఇతర బాధలు కలిగిస్తాయి. ఇంట్లో ఎప్పుడూ అవసరానికి ఒక అమృతాంజన్ సీసా ఉంచండి.



అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ నేడు అట్టపెట్టెలో వస్తూంది. పేసా 'అలూమినియం' లో సీలు చేయబడి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

JWT-AM-2339

శోభకృత్ నామ సం॥ పుష్య శు॥ పాడ్యమి ఉ 9-48 మూల ఉ 10-10 ఉ వ 8-23 మె: 10-10 వరకు రా వ 8-42 మె: 10-27 వరకు (శాలివాహన శకము: 26-9-1885) 17-12-1963 మంగళ వారము

"ప్రమద మొనర్చెదు నా నయనములకు నంత కటు నిలుము నాఁగా నిఃస్నేహము నిస్సంశయముం దనయమల మంత్రిం బల్లవింప నా శుకుఁ డరిగెన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

17 డిసెంబరు 1963

మంగళ వారము

అమెరికా 7 వ నౌకాదళం

—(o)—

అమెరికా సప్తమ నౌకాదళం తన కాపలా కార్యకలాపాలను హిందూమహాసముద్రానికి గూడావిస్తరింపగలదనిఒక వార్త ఇటీవల ప్రచారమైనది. ఈవిధంగా హిందూ మహా సముద్రముపై అనగా బంగాళా ఖాతం, అరేబియాసముద్రంతోపాటు పూర్తి భారతదేశ సముద్రపు జలాలపై యునైటెడ్‌స్టేటు తన నిఘాను విస్తరింప చూస్తున్నదని గ్రహించాలి. ఇందువలన మనకు కలిగే లాభనష్టాల గూర్చి ఒక తడవ ఆలోచించుకొనడం అప్రస్తుతం కాదు.

యునైటెడ్‌స్టేట్సు యొక్క ఈ ప్రతిపాదనను గూర్చి తనకేమీ తెలియదని భారత ప్రభుత్వము స్పష్టంచేసినా ఈ వార్తే నిజమైతే సప్తమ నౌకాదళ కార్యకలాపాల పరిధిని అమెరికా విస్తరించబూనుకున్నట్టయితే భారతప్రభుత్వము తన ఇష్టానిష్టాలను స్పష్టముగా యు.ఎస్. ప్రభుత్వానికి తెలుపవలసి ఉంటుంది. భారత ఉత్తర సరిహద్దులలో చైనా దురాక్రమణను జరిపి ఆక్రాంతమును స్వంతం చేయదలుచుకోవడమే కాక పెద్దపెట్టున సైన్యాన్ని కేంద్రీకరించి అదను చూచి మరోమారు దెబ్బ తీయదలుస్తున్నది. రెండోవైపు పాకిస్తాన్ గూడా సరిహద్దులలో అడపాదడపా కాల్పులను సాగిస్తూ నిరంతరం ఉద్రిక్త వాతావరణాన్ని కొనసాగింపదలుస్తున్నది. ఈ స్థితిలో మన రక్షణ శక్తిని పెంపొందించుకొని ప్రాదేశిక సమగ్రతను కాపాడుకొనడానికి మనము కృషి చేస్తున్నాము.

పాశ్చాత్య రాజ్యాలు చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి తమ విమాన బలాల ద్వారా మనకు ఆకాశరక్షణను కల్పించగలమని పూర్వంముందుకురాగా అట్టి రక్షణ అవసరంలేదని స్వీయ విమాన బలాన్ని పెంపొందించుకొనుటకు తోడ్పడమనేకోరాం. ఇప్పుడు గూడా సప్తమ నౌకాదళం కాపలా కార్యకలాపాలతో మనకు యు ఎస్. ఎట్టి రక్షణను ఇవ్వాల్సిన అవసరము లేదని అంతగా సహాయపడే ఉద్దేశ్యము, సానుభూతి ఉంటే మన నౌకాదళ విస్తరణకు తోడ్పడుమని కోర తగును.

అమెరికా సప్తమనౌకాదళం కార్యకలాపాల భారత మహాసముద్రానికి విస్తరించుటకు మనం అంగీకరించుటతో అమెరికన్ యుద్ధ నౌకలను భారత రేవులలో సౌకర్యాల కల్పించుట, అదే విధంగా యు.ఎస్. నౌకాదళ సిబ్బందికి అవసర సదుపాయాల ఇచ్చుట అవశ్యకము కాగలదు. మన సముద్ర జలాలలో మనం కంట్రోలు చేయుటకు వీలులేనట్టి, మన నౌకాబలముకన్నా బలీయమైనట్టి నౌకాబలం ఉనికిని మనము స్వీకరించి నట్లవుతుంది. ఇందువలన మనకు గల చైనా దురాక్రమణ ప్రమాదం ఏమైనా తగ్గగలదా? అంటే దానికి దీనికి సంబంధమే లేదు. మనకు చైనాతోగల పీడ హిమాలయ పర్వతశ్రేణి ప్రాంతమగు ఉత్తర సరిహద్దులలోగాని హిందూ మహా సముద్రములో కాదు. ఈ సరిహద్దు రక్షణకై మన సైనిక బల సంపదను అన్ని విధాలా పరిపుష్టం చేసుకొనడం, ప్రధాని నెహ్రూ పేర్కొనినటుల చైనా వాళ్లు తమంత తాముగానే మన ఆక్రమిత భూభాగాన్ని వదలి పోతారని తలవక అవిశ్రాంతంగా రక్షణ కార్యకలాపాలకు ప్రజలుతోడ్పడటం అవసరం. లేనిచో చైనాకు మన భూభాగాన్ని ధారాదత్తం చేసినటుల కాగలదు.

అమెరికా సప్తమ నౌకాదళ కార్యకలాపాల పరిధిని హిందూ మహా సముద్రానికి గూడావిస్తరింపగలదనిఒక వార్త ఇటీవల ప్రచారమైనది. ఈవిధంగా హిందూ మహా సముద్రముపై అనగా బంగాళా ఖాతం, అరేబియాసముద్రంతోపాటు పూర్తి భారతదేశ సముద్రపు జలాలపై యునైటెడ్‌స్టేటు తన నిఘాను విస్తరింప చూస్తున్నదని గ్రహించాలి. ఇందువలన మనకు కలిగే లాభనష్టాల గూర్చి ఒక తడవ ఆలోచించుకొనడం అప్రస్తుతం కాదు.

యునైటెడ్‌స్టేట్సు యొక్క ఈ ప్రతిపాదనను గూర్చి తనకేమీ తెలియదని భారత ప్రభుత్వము స్పష్టంచేసినా ఈ వార్తే నిజమైతే సప్తమ నౌకాదళ కార్యకలాపాల పరిధిని అమెరికా విస్తరించబూనుకున్నట్టయితే భారతప్రభుత్వము తన ఇష్టానిష్టాలను స్పష్టముగా యు.ఎస్. ప్రభుత్వానికి తెలుపవలసి ఉంటుంది. భారత ఉత్తర సరిహద్దులలో చైనా దురాక్రమణను జరిపి ఆక్రాంతమును స్వంతం చేయదలుచుకోవడమే కాక పెద్దపెట్టున సైన్యాన్ని కేంద్రీకరించి అదను చూచి మరోమారు దెబ్బ తీయదలుస్తున్నది. రెండోవైపు పాకిస్తాన్ గూడా సరిహద్దులలో అడపాదడపా కాల్పులను సాగిస్తూ నిరంతరం ఉద్రిక్త వాతావరణాన్ని కొనసాగింపదలుస్తున్నది. ఈ స్థితిలో మన రక్షణ శక్తిని పెంపొందించుకొని ప్రాదేశిక సమగ్రతను కాపాడుకొనడానికి మనము కృషి చేస్తున్నాము.

పాశ్చాత్య రాజ్యాలు చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి తమ విమాన బలాల ద్వారా మనకు ఆకాశరక్షణను కల్పించగలమని పూర్వంముందుకురాగా అట్టి రక్షణ అవసరంలేదని స్వీయ విమాన బలాన్ని పెంపొందించుకొనుటకు తోడ్పడమనేకోరాం. ఇప్పుడు గూడా సప్తమ నౌకాదళం కాపలా కార్యకలాపాలతో మనకు యు ఎస్. ఎట్టి రక్షణను ఇవ్వాల్సిన అవసరము లేదని అంతగా సహాయపడే ఉద్దేశ్యము, సానుభూతి ఉంటే మన నౌకాదళ విస్తరణకు తోడ్పడుమని కోర తగును.

అమెరికా సప్తమనౌకాదళం కార్యకలాపాల భారత మహాసముద్రానికి విస్తరించుటకు మనం అంగీకరించుటతో అమెరికన్ యుద్ధ నౌకలను భారత రేవులలో సౌకర్యాల కల్పించుట, అదే విధంగా యు.ఎస్. నౌకాదళ సిబ్బందికి అవసర సదుపాయాల ఇచ్చుట అవశ్యకము కాగలదు. మన సముద్ర జలాలలో మనం కంట్రోలు చేయుటకు వీలులేనట్టి, మన నౌకాబలముకన్నా బలీయమైనట్టి నౌకాబలం ఉనికిని మనము స్వీకరించి నట్లవుతుంది. ఇందువలన మనకు గల చైనా దురాక్రమణ ప్రమాదం ఏమైనా తగ్గగలదా? అంటే దానికి దీనికి సంబంధమే లేదు. మనకు చైనాతోగల పీడ హిమాలయ పర్వతశ్రేణి ప్రాంతమగు ఉత్తర సరిహద్దులలోగాని హిందూ మహా సముద్రములో కాదు. ఈ సరిహద్దు రక్షణకై మన సైనిక బల సంపదను అన్ని విధాలా పరిపుష్టం చేసుకొనడం, ప్రధాని నెహ్రూ పేర్కొనినటుల చైనా వాళ్లు తమంత తాముగానే మన ఆక్రమిత భూభాగాన్ని వదలి పోతారని తలవక అవిశ్రాంతంగా రక్షణ కార్యకలాపాలకు ప్రజలుతోడ్పడటం అవసరం. లేనిచో చైనాకు మన భూభాగాన్ని ధారాదత్తం చేసినటుల కాగలదు.

అమెరికా సప్తమ నౌకాదళ కార్యకలాపాల పరిధిని హిందూ మహా సముద్రానికి విస్తరించుటకు మనం అంగీకరించుటతో అమెరికన్ యుద్ధ నౌకలను భారత రేవులలో సౌకర్యాల కల్పించుట, అదే విధంగా యు.ఎస్. నౌకాదళ సిబ్బందికి అవసర సదుపాయాల ఇచ్చుట అవశ్యకము కాగలదు. మన సముద్ర జలాలలో మనం కంట్రోలు చేయుటకు వీలులేనట్టి, మన నౌకాబలముకన్నా బలీయమైనట్టి నౌకాబలం ఉనికిని మనము స్వీకరించి నట్లవుతుంది. ఇందువలన మనకు గల చైనా దురాక్రమణ ప్రమాదం ఏమైనా తగ్గగలదా? అంటే దానికి దీనికి సంబంధమే లేదు. మనకు చైనాతోగల పీడ హిమాలయ పర్వతశ్రేణి ప్రాంతమగు ఉత్తర సరిహద్దులలోగాని హిందూ మహా సముద్రములో కాదు. ఈ సరిహద్దు రక్షణకై మన సైనిక బల సంపదను అన్ని విధాలా పరిపుష్టం చేసుకొనడం, ప్రధాని నెహ్రూ పేర్కొనినటుల చైనా వాళ్లు తమంత తాముగానే మన ఆక్రమిత భూభాగాన్ని వదలి పోతారని తలవక అవిశ్రాంతంగా రక్షణ కార్యకలాపాలకు ప్రజలుతోడ్పడటం అవసరం. లేనిచో చైనాకు మన భూభాగాన్ని ధారాదత్తం చేసినటుల కాగలదు.

బ్రిస్టల్ జంతు ప్రదర్శనశాలలో తెల్ల పులులు

లండన్, డిసెం 16

రీవా మహారాజా నుంచి బ్రిస్టల్ జంతు ప్రదర్శనశాల కొన్న తెల్ల పులులు రెండూ హాయిగా ఉంటున్నవి ఈ పులులను గురించి బెల్‌గ్రాఫ్ పత్రిక సంపాదక లేఖలలో చాలా దుమారం జరిగినది. దాని మీదట ఆ పులుల బొమ్మను ఆ పత్రిక ప్రచురించినది. డెయిలీ టెలిగ్రాఫ్ విలేఖరి శ్రీ జె. ఎస్. లాంగ్ చంపా, చమేలీ చాలా ఆరోగ్యంగా ఉన్నవని లండన్, డెయిలీ టెలిగ్రాఫ్ డిసెంబరు 6 వ తేదీ పత్రికలో వ్రాసినారు. బిటన్‌కు రాగానే వాటిని పరీక్షించి, ఇటీవల మళ్ళీ పరీక్షచేసిన నిపుణులు కూడా ధృవపరచినారు ఈ అభిప్రాయమును.

రాష్ట్ర ఇంజనీయర్లకు గవర్నర్ విజ్ఞప్తి

స్వల్పడబ్బుతోకూడినడిజైన్లు తయారు చేయాలి

హైదరాబాద్, డిసెంబరు 16

పాశ్చాత్య దేశాలలో రూపొందించబడిన విలువయిన పద్ధతులను "కాపీ" మాత్రమే చేయకుండా, దేశ ప్రజల అవసరాలు తీరే విధంగా చౌకగాఉండే నమూనాలను రూపొందించడానికి ప్రయత్నించాలని గవర్నర్ శ్రీ పి. చంద్రారెడ్డినిన్న ఇక్కడ రాష్ట్ర ఇంజనీయర్లకు విజ్ఞప్తి చేశారు.

భారతీయ ఇంజనీయర్ల రాష్ట్ర శాఖ 26 వ వార్షికసమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

కొత్తఅధ్యక్షులు బ్రిగేడియర్ యమ్. కె. రావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సప్తమ యుద్ధ నౌకా దళం:

హిందూ మహా సముద్రానికి పంపాలని అమెరికా ఎత్తు

టాల్‌బట్ చర్చలు జరిపే సూచన: ఇండియా సందిగ్ధస్థితి

వాషింగ్‌టన్, డిసెంబరు 16

పశ్చిమపసిఫిక్ మహాసముద్రములో ఇప్పటివరకు ఉంటున్న అమెరికా సప్తమ యుద్ధ నౌకాదళము తన కార్యకలాపాలను హిందూమహాసముద్రములోకి విస్తృత పరచడానికి ఉపక్రమించడము కాల నిర్ణయముతోసహా అమెరికా నౌకాదళం చేతుల్లోనే ఉన్నదని తెలుస్తున్నది.

భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ మొన్న ఇక్కడ ఆసియా వ్యవహారాల సహాయ కార్యదర్శి శ్రీ ఫిలిప్ టాల్‌బట్‌ను కలిసి ఈవిషయమే ముచ్చటించారని దానికి శ్రీ టాల్‌బట్ సమాధానం, మొత్తముమీద సంతృప్తముగా ఉన్నదని తెలుస్తున్నది.

కొంత కాలము క్రితము శ్రీ హారిమెన్ బృందము భారతదేశము వెళ్ళినప్పుడే ఈ ప్రతిపాదన వచ్చినదని శ్రీ టి. టి. కృష్ణమాచారి అమెరికాలో పర్యటించినప్పుడుకూడా తిరిగి యీ ప్రస్తావన వచ్చినదని అయితే ఈ విషయములో రెండు దేశాలమధ్య గట్టి సంప్రదింపులేమీ జరుగలేదని అంటున్నారు.

సప్తమ నౌకాదళ కార్యకలాపాలను హిందూ మహాసముద్రానికి విస్తృత పరచాలనే నిర్ణయము అమెరికాయే గైకొని ఉంటుందని అందువలన భారతదేశము దీనికి ఏ విధమైన బాధ్యత వహించవలసిన పని లేదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు కొందరు భావిస్తున్నారు. వారి అభిప్రాయము ప్రకారము అమెరికా తన నిర్ణయాన్ని మెల్లగా చాప క్రింద నాళ్లవలె అమలు జరపాలని చూస్తున్నదని లేకపోతే కొద్దిరోజులలో భారత దేశము సందర్శించనున్న జనరల్ మాగ్రిబెల్ టైలర్ తమ నిర్ణయముపై భారత దేశముతో చర్చలు జరుప వచ్చునని అనుకుంటున్నారు. ఒకవేళ టైలర్ చర్చలు జరిపినట్లయితే అంగీకార యోగ్యమునకు పరిస్థితికూడా ఏర్పడవచ్చునని వారు భావిస్తున్నారు. చర్చలే జరిగినట్లయితే "ఈ ఉపకారము మాకు అవసరములేదు కాబట్టి మీ కార్యకలాపాలకు మేము సహకరించబోమని" గౌరవంగా అమెరికాకు చెప్పటంకన్న భారతదేశానికి వేరు గత్యంతరము లేనట్లే ఇక్కడ భావిస్తున్నారు.

ఇది గనక జరిగినట్లయితే భారత దేశముపై అమెరికాకు కాంగ్రెసులో కొందరికి ఆగ్రహం కలగకపోదనీ, ఒకవేళ భారతదేశము అమెరికా ప్రతిపాదనను అంగీకరిస్తే అలీన దేశాలు పెదిమనిరిచే ప్రమాదము ఉంటుంది. ముందు పరిణామాలను రప్పాకూడా శ్రద్ధగా గమనిస్తున్నది.

భారత దేశం ఎదుర్కొంటున్న ఈ సందిగ్ధ అవస్థ టాల్‌బట్‌కు ఎరుక చేయబడిందనీ, రెండుదేశాలకు సమష్టి ప్రయోజనకరంగాఉండే ఏచర్యకైనా అమెరికాయే పూనుకోవలసియున్నది.

చైనా దురాక్రమణకు గురియైన భారత సరిహద్దు ప్రాంతాలలో చైనా నౌకాదళ మేదీ లేనప్పటికీ, అమెరికా ఈ నిర్ణయం గైకొనడానికి కారణము పాకిస్తాన్-భారత దేశాలు పదే పదే కోరినప్పటికీ తను సూపర్ సానికు విమానాలు ఇవ్వకపోవడం వల్ల నేనని భావించడానికి అవకాశంకనిపిస్తున్నది.

తాను సూపర్ సానికు విమానాలు అడగడానికి భారతదేశం తగు సాంకేతిక కారణాలు చూపుతున్నప్పటికీ పాకిస్తాన్ కూడా తనకు విమానాలు అవసరము ఉన్నవని చెప్పడానికి ఏదో సాకు చూపుతూనేఉన్నది. అందువలన హిందూమహాసముద్రంలోకి అమెరికా సప్తమ యుద్ధనౌకా ప్రవేశముతో అక్కడ ఒక విమాన స్థావరం కూడా ఏర్పడుతుందని అంటున్నారు. ఇది తరలి వచ్చినప్పుడు హిందూమహాసముద్రంలో ఉండి యే ఉపఖండాలతో ఎక్కడైనా బోక్యము కల్పించుకోగలుగుతుంది. దానితోపాటు - భారత దేశాలు అమెరికా నుండి మరింత విమానబలాన్ని కోరవలసిన అవసరం తీరిపోగా ఇక యుద్ధనౌకల అవసరం కూడా అంత ఎక్కువగా ఉండదు. అమెరికా సప్తమనౌకాదళం హిందూ మహాసముద్రంలో ప్రవేశిస్తే దానికి యుద్ధ విమానాలు దిగడానికి వీలుగా ఉండే ఒక నావ, నాలుగు డిస్ట్రాయర్లు ఒక స్లేట్ టాంకర్ ఉండగలవని తెలుస్తున్నది.

సప్తమ నౌకాదళ కార్యకలాపాల విస్తరణ హిందూమహాసముద్రంవైపు ఏమాత్రం జరిగినా అది సిలోన్, ఈ ప్రాంతంలోని ఇతర దేశాల స్వాతంత్ర్యానికే గొడ్డలిపెట్టు కాగలదని సిలోన్ వామపక్ష, ప్రతిపక్ష నాయకుడు గుణవర్ధన ఢిల్లీలో ఒక పెచ్చరిక చేశారు. ఒక పత్రికా విలేఖరులసమావేశంలో మాట్లాడుతూ భారత దేశం ఈ ప్రమాదం దృష్టిలో ఉంచుకొని వ్యవహరించగల దన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

1963-65 సంవత్సరానికి గిల్డ్ ఎన్నికలు

హైదరాబాద్, డిసెం 16

1963-65 సంవత్సరానికి సుల్తాన్ బజార్ ప్రభుత్వోన్నత పాఠశాలలో జరిగిన తెలంగాణా ఎయిడెడ్ మరియు ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయుల గిల్డు నిర్వాహక వర్గానికి యీ క్రింది వారు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినారు. రాష్ట్రోపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. యోగీంద్ర ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసరుగా వ్యవహరించారు.

అధ్యక్షుడు శ్రీ కె. వి. అయ్యర్; ఉపాధ్యక్షులు శ్రీ టి. ఆర్. పింపల్ మరియు అంబాదాస్‌రావ్ జాగీర్‌దార్; ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణమూర్తి; సంయుక్త కార్యదర్శులు శ్రీ బఛ్‌రాజ్ సింగ్ మరియు శ్రీ సయ్యద్ జాఫర్; ట్రెజరర్ శ్రీ వి. వెంకటేశ్వర్లు.

నదీ ప్రాజెక్టుల నిర్మాణం తీవ్రతరం చేసే సమస్య

పరిశీలనలో ఉన్నదని కె. ఎల్. రావు వెల్లడి

అహమ్మదాబాద్, డిసెం 16

దేశంలో బృహత్తరమైన బహుళార్థనదీ ప్రాజెక్టుల నిర్మాణాన్ని తీవ్రతరం చేసే సమస్యను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి మంత్రి డా॥ కె. ఎల్. రావు నిన్న ఇక్కడఅన్నారు.

నర్మదా ప్రాజెక్టుతో సహా అట్టి బృహత్తర ప్రాజెక్టులు ఆరులేదా ఏడు పరిశీలనలో ఉన్నాయని ఆయన విలేఖరులకు చెప్పారు.

లైసెన్సులేని తుపాకి కేసు విచారణ

బోగిపేట మెజిస్ట్రేటు శ్రీ మహేశ్ నారాయణచే ప్రారంభం

(గోలకొండ పత్రిక విలేఖరి)

బోగిపేట, డిసెంబరు 16

ఆందోలు తాలూకా దెవునూరు గ్రామానికి చెందిన శ్రీ వి.ఎస్. పట్వారి విశ్వనాథరావు ఇంటిలో లైసెన్సులేని తుపాకి పట్టుబడిన సందర్భంగా ఈకేసు విచారణకు మెదకుజిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి, యస్. పి. లెటరును పురస్కరించుకొని నవంబరు 27వ తేదీన అనుమతి ఇచ్చారు. అల్లాదుర్గం పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ అల్తాఫ్ హుసేన్ నవంబరు 29వ తేదీన బోగిపేట మునిసిఫ్ కోర్టులో ఛలాన్ దాఖల్ చేసినారు. బోగిపేట మెజిస్ట్రేట్ శ్రీ మహేశ్ నారాయణ ఈకేసు విచారణ ప్రారంభించారు.

మానవ హక్కుల దినం

బషీర్‌బాగ్ ప్రెయినింగ్ కళాశాలలో

హైదరాబాదు, డిసెం 16

బషీర్‌బాగ్ ప్రెయినింగ్ కళాశాలలో గత మంగళవారం నాడు జరిగిన మానవ హక్కులదిన సందర్భమున యేర్పాటు చేయబడిన సభకు కళాశాలలో ఉపన్యాసకులు శ్రీ జి. మనోహరరావు ప్రసంగిస్తూ అమెరికా అధ్యక్షులు శ్రీ కెనెడీ మరణం మానవకోటి సమానత్వ ఆశయానికి శాశ్వత చిహ్నంగా ఉండగలదని జోహారు లర్పించారు. విద్యాలయంలో ప్రాథమిక హక్కుల విజ్ఞానం బాల బాలికలకు కల్గించవలసిన ఆవశ్యకత ఉన్నదని వ్యక్తం చేశారు. కాలేజి విద్యార్థులు శ్రీ గంగరాజు, శ్రీ రాజేశ్వర రావు, శ్రీ సి. భూమయ్య ప్రభృతులు మానవహక్కుల దిన ప్రాముఖ్యాన్ని వివరించారు.

1965లో ప్రపంచ శాంతి మహాసభ

వార్సా, డిసెంబరు 16

సంపూర్ణ సార్వభౌతిక నిరాయుధీకరణకోసమూ, అవరిష్కృత సమస్యలశాంతియుత పరిష్కారంకోసమూ పోరాటాన్ని గురించిన విషయాలను చర్చించడానికి ప్రపంచ శాంతి మహాసభను 1965 మార్చిలో జరపడానికి ప్రపంచ శాంతి సంఘం నిర్ణయించింది.

మహారాష్ట్రలో లీనం కావాలనే గోవా ప్రజలు కోరుతున్నారు

గోవా నుండి ఎన్నికైన ఎం. పి. ల ప్రకటన

బొంబాయి, డిసెం 16

గోవా నుండి ఎన్నికయిన ఎం. పి. ముకుంద్ మిత్రే గోవా మహారాష్ట్రలో లీనమయ్యేవరకు గోవాప్రజలు విశ్రమింపబోరని తెలిపారు.

తమకు తమతోపాటు గోవా నుండి లోకసభకు ఎన్నికయిన పీటర్ ఆల్వార్స్‌కు బొంబాయిలో ఏర్పాటు చేయబడిన సన్మానంలో ప్రసంగిస్తూ శ్రీ మిత్రే పైవిధంగా చెప్పారు. ఈ సన్మానసభకు ప్రజాసోషలిస్టు పార్టీ చైర్మెన్ ఎస్. ఎం. జోషి అధ్యక్షత వహించారు.

ఆల్వార్స్ తమ ప్రసంగములో గోవా ప్రజలు తమ నిర్ణయాన్ని స్పష్టముగా ప్రకటించారని ఐనా ప్రధాని నేహ్రూ గోవా ప్రత్యేక ప్రతిపత్తి ఇంకా కొంతకాలము కొనసాగగలదని ప్రకటించి ఈ వ్యవహారాన్ని క్లిష్ట పరచజూస్తున్నారని అన్నారు.

పాపన్నపేటలో దొంగతనం

(గోలకొండ పత్రిక విలేఖరి)

బోగిపేట, డిసెంబరు 16

అందోలు తాలూకా పాపన్నపేట గ్రామములో ఈనెల 11వ తేదీన బస్సు స్టేజివద్ద కాజిహోటల్లో తుపులూరు గ్రామానికి చెందిన విఠల్ తండ్రి కిష్టయ్య అనే బట్టల వ్యాపారి నిద్రించగా వారివద్దను డి రూ. 70 లు మరికొన్ని బట్టలు, హోటలుయజమానివద్ద మరికొంత నగదు సామాను దొంగలించినారు.

స్థానిక పోలీసులకు తెలుపుకోగా ఏలాటి చర్యలు తీసుకోనట్లు తెలుస్తున్నది.

ఇంతకు పూర్వముగూడ ఇదేస్టేజి వద్ద అనేక దొంగతనాలు జరిగినవి. ఐనాదొంగలు పట్టబడలేదు. పోలీసుల అశ్రద్ధవల్లనే, అసమర్థతవల్లనే దొంగతనాలు దిన దినము విజృంభిస్తున్నాయని ప్రజలు అంటున్నారు.

సోవియట్ సైనిక వ్యయం తగ్గింపు

మాస్కో, డిసెం 16

సోవియట్ ప్రభుత్వము తన సైనిక వ్యయాన్ని 600 మిలియన్ రూబుల్స్ (రు. 89.0 మిలియన్‌లు) తగ్గించుకుంటున్నదని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

పాపన్నపేట ఆర్. టి. సి. బస్సు సౌకర్యాలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

బోగిపేట, డిసెం 16

అందోలు తాలూకాలో పాపన్నపేట మెదకు రోడ్డుకు ఆర్. టి. సి. బస్సులు సరిపోక ప్రయాణీకులు అనేక ఇబ్బందిపడుచున్నారు. ఇంతకుముందు ఈ రోడ్డుకు ఉదయం ఒక బస్సు ఎక్కువ యుండెను. ముందే ఈ రోడ్డుకు ఇబ్బంది అంటే ఈ బస్సును తీసివేయటముతో ప్రయాణీకులకు గోరు చెట్టపై రోకలి పోటన్నట్లు అయింది. ఈనెల 13 వ తేదీ హైదరాబాదు నుండి బోగిపేట, బొడిమిటపల్లి గుండవెల్లు బస్సు టెక్కాలువద్ద సుమారు 20 మంది ప్రయాణీకులను వదలివేసి మెదకు వెళ్ళిన కారణముగా ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడవలసివచ్చింది.

కావున ఆర్. టి. సి. అధికారులు సమయవేళలు లెక్కించి అమూలాగ్రముగా ఆలోచించి మరో బస్సును ఎక్కువ వదలనిచో ఆర్. టి. సి. డిపార్టుమెంటు బదునామునుగాకతప్పదు. వెంటనే బస్సును విడువాలని ప్రజలు కోరుచున్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో సహకార మార్కెటింగ్

లార్‌గంజ్ సంఘం సాధించిన శీఘ్ర అభివృద్ధి

న్యూఢిల్లీ, డిసెంబరు 16

ఉత్తరప్రదేశ్ రాష్ట్రములో ప్రస్తుతము సుమారు 480 మండీలు మార్కెట్లు ఉన్నాయి. వీటిలో 200వరకు పెద్దమార్కెట్లు. మిగతావి చిన్నతరహా మండీలు. 1961-62 సహకార సంవత్సరాంతానికల్లా రాష్ట్రంలోని ప్రధానమైన మార్కెట్లు, మరికొన్ని చిన్న మార్కెట్లకు ప్రయోజనము సమకూరుస్తూ 190 ప్రాథమిక మార్కెటింగ్ సంఘాలు నెలకొల్పబడినాయి.

ఉత్తరప్రదేశ్‌లో ప్రధానమైన మండీలలో ముఖ్యముగా పేర్కొనదగినది లార్‌గంజ్ మండీ. ఇది రాయెబరేలీ జిల్లాలో ఉన్నది. నూనె విత్తులు, బియ్యము వ్యాపారము దృష్ట్యా ఈ మండీకి ప్రత్యేక ప్రాముఖ్యం ఉన్నది.

రాయెబరేలీ జిల్లారైతులకు మార్కెటింగు సౌకర్యము కల్పించి వారి అవసరాలు తీర్చడానికీ మరోవంక సుల్తాన్‌పూర్, ప్రతాప్‌గర్హ్ జిల్లాలకు పంపిణీ కేంద్రముగా ఉపయుక్తం కావడానికీగాను 1958వ సంవత్సరములో లార్‌గంజ్ సహకార మార్కెటింగ్ సంఘం నెలకొల్పబడింది.

మొత్తము అయిదు అభివృద్ధి బ్లాకులకు ఈ సంఘము వివిధ మార్కెటింగ్ సౌకర్యాల కల్పిస్తున్నది. యీ మార్కెటింగ్ సంఘములో సుమారు 209 సేవా సహకార సంఘాలకు 50 బహుళార్థ సాధక సంఘాలకు సభ్యత్వము కల్పించారు. ఇదికాక దాదాపు 2650 మంది విడి వ్యక్తులకు కూడా ఇందులో సభ్యత్వము ఉన్నది.

1958లో ఈసంఘము ప్రారంభమైనప్పుడు దీని వాటా మూలధనము రూ. 36,600లు మాత్రమే కాగా ఇప్పుడు దీని వాటా మూలధనము రూ. 1,20,000 లకు పెరిగింది. సహకార సంవత్సరాంతానికి ఈ సంఘము యొక్క నిర్వహణ మూలధనము రూ. 2.47 లక్షలుకాగా అందులో ఈ సంఘము సొంత పెట్టుబడి రూ. 1 55 లక్షలవరకు ఉన్నది.

ప్రస్తుత సంవత్సరము ఆఖరునాటికి ఈ సంఘము వేరుసెనగ, నూనెవిత్తులు వరిధాన్యం ప్రొసెసింగ్ యంత్రాలను సమకూర్చుకొంటుంది. దీనిమూలముగా రైతులకు తమ ఉత్పత్తులకు మంచి ధరలు గిట్టుబాటు కావడానికీ కొనుగోలుదారులకు మంచి నాణ్యమైన నూనె లభ్యము కావడానికి అవకాశం కలుగుతుంది.

హి

250పౌండ్ల ఉపగ్రహం ప్రయోగం

ఫ్లోరిడా, డిసెం 16

265 పౌండ్ల బరువుగల ఒక ఉపగ్రహం ఇక్కడి నుండి మంగళవారం నాడు అంతరిక్షంలోకి ప్రయోగించబడనున్నది. వాతావరణం తెలుసుకోవడంలో ఈ ఉపగ్రహం కొత్తదనాన్ని ప్రారంభించగలదని అత్యంత ఆశాభావముతో ఉన్నారు.

ఆయుర్వేద వైద్యుల సమ్మేళనము.

తెనాలి, డిసెం 16

డిసెంబరు 18 నేదిన శ్రీ భరద్వాజ ఆయుర్వేద కో-ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్సు ఆవరణలో ఆయుర్వేద ఔషధ విజ్ఞాన సంభాషణా సమ్మేళనం జరుగును. సభకు ఆంధ్రదేశ ఆరోగ్య శాఖామంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. ప్రారంభం మునిసిపల్ శాఖామంత్రి శ్రీ ఆలపాటి జరుపుతారు.

కలకత్తా రేవుకు పరిశోధనల నౌక "అనుసంధాని"

హుగ్లీనది పరిశీలనలకు

న్యూఢిల్లీ, డిసెం 16

కలకత్తా రేవు అధికారుల కోసం స్కాట్లాండ్‌లో నిర్మించిన పరిశోధన నౌక "అనుసంధాని" ఇప్పుడు వాడుకలో ఉన్నది. హుగ్లీ నదిలో నౌకలు ఎదుర్కొన్న చిక్కులను నిపుణులు పరిశీలించి, తగు ఉపాయములను సూచించడానికి ఉపయోగపడుతుంది ఈ నౌక. హుగ్లీనది సమస్యల పరిశీలనకు ఒక శాఖను 1962 ఫిబ్రవరిలో కలకత్తా రేవు అధికారులు ఏర్పాటు చేసినారు. ఆ శాఖ తాలూకా పరిశోధన నౌకలలో ఒకటి "అనుసంధాని" సెప్టెంబరులో కలకత్తాకు వచ్చినది. నది ప్రవాహ వేగమూ, ఆటుపోటులూ తదితర విషయాల పరిశీలనకు ఉపయోగపడుతుంది అనుసంధాని.

శాస్త్రవేత్తలూ, సర్వేయర్లవంటి వారు 56గురు ప్రయాణం చేయవచ్చు ఈ నౌకలో. పనిచేయవలసిన చోటుకు తర్వాత వెళ్ళవలసి ఉంటుంది. నదిలో సుడిగుండములవంటివి ఉంటవి. కనుక 11.5 నాట్లవేగంతో పోవడానికి ఉపయోగపడే డీజిల్ ఇంజన్‌ను అమర్చినారు ఈ నౌకకు. ఆరువాట్లకంటే తక్కువ వేగంలో పోవడానికి వీలుగా మరొక చిన్న ఇంజన్‌ను అమర్చినారు. ఈ రెంటిలో యే ఇంజన్‌తోనైనా నడిపించవచ్చు నౌకను.

ఈనౌకను స్కాట్లాండ్‌లోని ప్లమింగ్ ఫెర్గూసన్ లిమిటెడ్ నిర్మించినది. సుంకముతోసహా ఈనౌక ఖరీదు రూ. 56 లక్షలు. ఇంతకు పూర్వము కలకత్తా రేవుకు "అజయ్" అనే బెడ్డును సప్లయ్ చేసినది ఈ సంస్థ.

బ్రిటన్ నుంచి ఇండియాకు విమాన సామగ్రి

న్యూఢిల్లీ, డిసెం 16

ఈ సంవత్సరం మొదటి పదినెలల్లో ఎగుమతుల ద్వారా బ్రిటిష్ విమానాల పరిశ్రమ పౌ॥ 9,59,09,813 సంపాదించినది. బ్రిటన్ నుంచి విమానములనూ, విమాన భాగములనూ ఎక్కువగా కొన్న దేశములలో రెండవది భారతదేశము. పౌ॥41,75,853విలువ చేసే విమానములనూ, విమానభాగములనూ కొన్నది. పౌ॥ 45,42,786 విలువచేసే విమానములనూ, విమాన భాగములనూ ఆస్ట్రేలియా కొన్నది.

శ్రీ బి. వి. గురుమూర్తి

హైదరాబాదు, డిసెం 16

రవాణా కార్మిక శాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఢిల్లీనుండి నిన్న ఉదయం నగరానికి తిరిగి వచ్చారు.

మున్సిపల్, భవన నిర్మాణ శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నిన్న మధ్యాహ్నం తెనాలి వెళ్లారు.

లండన్‌లోని కాంగో రాయబారి రాజీనామా

లండన్, డిసెంబరు 16

కాంగో ప్రభుత్వ నాయకులు తమతో సహకరించడం లేదని ఆరోపిస్తూ లండన్‌లోని కాంగో రాయబారి థామస్ ఆర్. కాంజా తమ పదవికి రాజీనామా యిచ్చారు.

పెసిడెంట్ నాసర్-చౌఎన్‌లే సంప్రదింపులు

కైరో, డిసెంబరు 16

నిన్న రాత్రి కుబె భవనములో ప్రెసిడెంట్ నాసర్, చైనా ప్రధాని చౌఎన్ లే సంప్రదింపుల ప్రారంభించారు. చైనా ప్రధాని వెంట విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ మరో ఐదుగురు చైనా అధికారులు ఈ సంప్రదింపులందు పాల్గొన్నారు.

ప్రెసిడెంట్ నాసరుకు గూడా ఆరుగురు సలహాదారులు సంయుక్తఅరబ్ రిపబ్లికు ఉపాధ్యక్షులు సాయుధ దళాల డిప్యూటీకమాండరు మార్షల్ అబ్దుల్ హకీం అమర్ ఈ సంప్రదింపులందు తోడ్పడినారు.

ఫిల్ ఖానా వైశ్యభవనములో భారత భారతీ మహోత్సవం

హైదరాబాద్, డిసెంబరు 16

భారతీయ భక్తజనసంఘ స్థాపకులు శ్రీకృష్ణదాస్ దంపతులు నిన్న టినుండి ఫిల్ ఖానాలోని వైశ్య భవనములో భారత భారతి మహోత్సవమును నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమములో ప్రతినిత్యము శ్రీవిష్ణు, లలిత సహస్రనామార్చనలు, మహాభారత నవనీతం- శ్రీకృష్ణ తులామృతము ప్రవచనాలు జరుగుతవి. 27వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినము రోజున సామూహిక అర్చన జరుగుతుంది.

హైదరాబాద్ ప్రముఖవ్యక్తులు సేకరించిన వాటిని

తప్పక దర్శించండి:

22-12-63 ఆదివారం ఆబిడ్‌రోడ్‌లోని మూసాబిల్డింగ్‌లో

గొప్ప వేలం

క్యూరియోస్, పూర్వపు చైనా పాలరాయి, కంచు విగ్రహములు, కాశ్మీరీ, కట్లరీ, గ్లాస్ అండ్ ఇతర వేర్, చాందిలీలు, బ్యాస్కెట్స్, చెక్కడపు పాత్రలు, పెర్షియన్ తివాచీలు, డ్యూరీలు, ఉత్తమరకపు ఫర్నిచర్ అందమైన అలంకరణ వస్తువులు.

డిశంబర్ 20, 21 తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

బ్రాంచి, మూసాబిల్డింగ్, ఆబిడ్‌రోడ్,

ఫోన్: 41849.

మీరు ఇంటిని అమ్మదలచినారా!

నగరంలోని దిగువ కేంద్రములో మాక్లయింట్లకు రు 15,000 నుండి 40,000 శ్రేణిలో అనేక విధములైన ఇండ్లు కావలెను. మీరు ఏదైన అమ్మదలచే యెడల డాక్యుమెంట్లు కాపీలతో వెంటనే మాతో సంప్రదించండి అమ్మబడే ఆస్తికి ఎట్టి చిక్కులు, పేచీలు లేకుండా వుండవలెను.

1. కాచిగూడ	13. నాంపల్లి
2. ఇసామియాబజార్	14. మల్లేపల్లి
3. సుల్తాన్‌బజార్	15. సోమాజిగూడ
4. ముషీరాబాద్	16. బేగంపేట
5. అశోక్‌నగర్	17. అమీర్‌పేట్
6. హిమాయత్‌నగర్	18. సికింద్రాబాద్
7. హైదర్‌గూడ	19. బంజారా హిల్స్
8. బషీర్‌బాగ్	20. మాసాబ్‌ట్యాంక్
9. నాబత్‌పహాడ్	21. హుమాయూన్‌నగర్
10. సైఫాబాద్	22. మలక్‌పేట
11. ఖైరతాబాద్	23. రోమల్‌గూడ
12. ఎ. సి. గార్డ్సు	

ఇండ్లు అమ్మదలచినవారు మా మేనేజర్‌ను వ్యక్తిగతముగా సంప్రదించి తమ ఆస్తులను వారితో బుక్ చేసుకోండి:

సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్

హిమాయత్‌నగర్ పోస్టాఫీసు యెదుట

లిబర్టీరోడ్, హైదరాబాద్ ఫోన్: 35843.

(Kiron)



హైదరాబాద్-ఎ

బుధవారం డిసెంబరు 18

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని' 6-55సూక్తిముక్తావళి: విదురనీతి (ఆంధ్ర మహాభారతము నుండి) 7-00 తె-వా, 7-15 సి. హెచ్. పితాంబరాచారి 7-45 పంకారునాథ్ ఠాకూరు 8-00ఆం-వా, 8-15దేశభక్తిగీతాలు: బృందగానం 8-30 ఆర్. రాధ ఆర్. నాగలక్ష్మి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నతపాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజము 1-30 జె. ఎమ్. డొమింగో; వయొలిన్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బివతె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బివతె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 పాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 కన్నడ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్ 7-30 హైదరాబాద్ బివతె, 8-00 నాటిక (మద్రాసునుండి రిలే) 8-30 ఢిల్లీనుండిరిలే8-45లలితసంగీతం వి. వసంత సి. సావిత్రిదేవి 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30ఢిల్లీనుండిరిలే 10-00 నాటిక (ఉర్దూ) 10-15 జె. ఎమ్. డొమింగో: వయొలిన్, 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాతమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎవతె, 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవతె, 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎవతె, 12-10 రామాయణ కథ 12-30 హైదరాబాద్ ఎవతె 2-00 సి, హెచ్ పీతాంబరాచారి 2-30ప్రసార సమాప్తి.

60.2 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎవతె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 లయవిన్యాసం: పాల్ఘాట్ కృష్ణమణి: మృదంగం కృష్ణాపురం ఎమ్. వైద్యనాథన్: ఘటం 8-00 హైదరాబాద్ ఎవతె, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామసంగీతం 9-30 హైదరాబాద్ ఎవతె, 10-00 ఆర్. రాధ, ఆర్. నాగలక్ష్మి 10-30 హైదరాబాదు ఎవతె, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (రిలే)

విజయవాడ

357.1 (మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగము, 7-30 సి. వి. రూలతి; వీణ 8-00 ఆం-వా,8-15 దేశభక్తి గేయాలు, (హైదరాబాదు నుండిరిలే) 8-30 హైదరాబాద్ వతె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 ఉన్నత పాఠశాలలకు, (హైదరాబాదు నుండి రిలే), 12-10 భారత దేశం: చైనాభూతం, 12-20 గానసుధ, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం [హైదరాబాద్ నుండి రిలే], 1-30 ఫిల్మ్ సంగీతము, 1-40 హిం-వా,1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

యు. ఎస్. సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ టాయిలర్ రాక

న్యూఢిల్లీ, డిసెం 16

యు. ఎస్. సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ మాక్స్‌వెల్ టాయిలర్ తమ సతీమణితో సహా భారత దేశాన్ని మూడు రోజుల పాటు దర్శించి భారత ప్రభుత్వ సైనిక అవసరాల గ్రహించడానికి వచ్చారు.

పాలం విమానాశ్రయంలో. భారత సైనిక దళాల ప్రధానాధికారి చౌధరి ఆతని సతీమణి భారతదేశంలోని యు. ఎస్. రాయబారి బౌల్సు వారి సతీమణి స్వాగతమిచ్చారు.

జనరల్ టాయిలర్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఐదేళ్ళ తరువాత తాము భారత దేశానికి రావడానికి సంతోషిస్తున్నామన్నారు. ఇక్కడి అమెరికా రాయబారితోను, భారతీయ మిత్రులతోను కలువ ఉవ్విళ్లూరుతున్నామని చెప్పారు. తాము ఇంతకన్నా పత్రికా విలేఖరులకు చెప్పగలిగిందేమీ లేదన్నారు. రేపు టాయిలర్ ప్రధాని నెహ్రూను అరగంటసేపు కలుస్తారు. విదేశ వ్యవహారాల మంత్రాంగ కార్యదర్శి ఎం. జె. దేశాయి, విదేశాంగ కార్యదర్శి వై. డి. గుండేవియాల గూడా రేపు కలిసి రెండుదినిమిషాల సేపు మాట్లాడుతారు. జనరల్ టాయిలర్ బహుశః అమెరికా సప్తమ నౌకాదళ కార్యకలాపాల పరిధిని భారత మహాసముద్రానికి విస్తరించే ప్రతిపాదనపై భారత ప్రధానితోను, భారత ఉన్నతాధికారులతోను చర్చించగలరని తలచబడుతున్నది.

తురత్‌లో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

మోర్తాడు, డిసెం 16

పంచాయత్ సమితి బ్లాకు మోర్తాడు ఆధ్వర్యమున తురత్ గ్రామములో గ్రామీణ సహాయకుల శిక్షణా శిబిరం ఏర్పాటు చేయబడినది. శ్రీ హబీబుద్దీన్ డిప్యూటీకలెక్టర్ (పోచంపాడు ప్రాజెక్టు) శిబిరము ప్రారంభించిరి. శ్రీ యస్. ఇం|దకరన్ రెడ్డి సమితి అధ్యక్షులు అధ్యక్షతవహించిరి. ముందుగా శ్రీ యస్. నారాయణ బి. డి. ఓ. ప్రముఖుల ఆహ్వానిస్తూ శిబిరముయొక్క ముఖ్యోద్దేశములను తెల్పిరి. శ్రీ కె గోపాలం తహసీల్దారు (ఆర్మూరు) కూడా ప్రసంగించిరి.

50 మంది శిక్షితులకు. వ్యవసాయము, పశుపోషణ, ఆరోగ్యము, సాంఘిక విద్య పంచాయతులపై విస్తరణాధికారులు శిక్షణ ఇచ్చిరి.

ప్రభుత్వ ఉత్తర్వు సవాల్ చేస్తూ మాజీ సబ్ రిజిష్ట్రార్ "రిట్" దరఖాస్తు

హైదరాబాద్, డిసెం 16

"రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్" ఇన్‌స్పెక్టర్ జనరల్ తనను ఉద్యోగము నుండి తొలగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ మాజీ సబ్ రిజిష్ట్రార్ శ్రీ వి. వి. కుద్దూస్ పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు అంగీకరించింది. ఈ డివిజన్ బెంచ్‌లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణరాజు, న్యాయమూర్తి శ్రీ అనంతనారాయణ అయ్యర్ ఉన్నారు. అంతకు పూర్వం శ్రీ కుద్దూస్ ప్రభుత్వానికి అప్పులు చేసుకొనగా ఇన్‌స్పెక్టరు జనరల్ ఉత్తరువులనే ప్రభుత్వం కూడా ధృవపరిచింది.

తమపై నేరాన్ని విచారించిన అధికారి నివేదికలోని అంశాలను ఇన్‌స్పెక్టరు జనరల్ తమకు తెలుపలేదని విచారణ పద్ధతి కూడా సక్రమంగా జరగలేదు కనుక తమకు రాజ్యాంగ రీత్యా ఉన్న ప్రాథమిక హక్కులనే కాదనటం జరిగినదని దరఖాస్తుదారు తమ దరఖాస్తులో పేర్కొన్నాడు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 పాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంధ్యానాట సంగీత రూపకం [హిందీ] రచన: ఆర్. నరసింహమూర్తి 7-45 రణదుందుభి సంగీత రూపకం 8-00 నాటిక (మద్రాస్ నుండి రిలే), 9-30 ఢిల్లీనుండి రిలే 8-40 వాద్య బృందము 8-55 ప్రస్తుతాంశము, 9-00ఆం-వా,9-15 ఆంగ్లంలో, 9-25 మణిమాల 9-30 ఢిల్లీనుండిరిలే 10-00 సి.వి మూలతివీణ 10-30 ఆం-వా, 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధభారతి (రిలే)

సిద్ధిపేట తాలూకా టోర్నమెంటు

సిద్ధిపేట, డిసెం 16

సిద్ధిపేట తాలూకా టోర్నమెంటు ఈ నెల 6, 7, 8 తేదీలలో స్థానిక ప్రభుత్వ హైయర్ సెకండరీ స్కూలు ఆవరణలో జరుపబడినది. దీనిని డిప్టి కలెక్టరు శ్రీ యస్. యన్. మోస్విగారు టోర్నమెంటు కమిటీ అధ్యక్షులు ప్రారంభించారు పంచాయతి సమితి సిద్ధిపేట అధ్యక్షులు శ్రీ కె. ఎల్లారెడ్డిగారు అధ్యక్షత వహించారు. పదకొండవ తరగతి బాలుడు బాలరాజు కాగడాను పట్టుకొని క్రమశిక్షణతో పరుగెత్తుకొనివచ్చి శ్రీ మోస్విగారికి టోర్నమెంటు దీపము వెలిగించుటకు ఆ కాగడాను అందించినాడు- శ్రీ మోస్విగారు దీపమును వెలిగించినారు. టోర్నమెంటు సెక్రటరీ గారు శ్రీ అమీర్‌హంజ, శ్రీ యస్. విఠల్ రావుగారు వర్యవేక్షణలో మార్చ్‌పాస్టు జరిగినది. ఇందు స్థానిక ప్రభుత్వ హైయరు సెకండరీ స్కూలు స్థానిక న్యూహైస్కూలు, మిడిల్ స్కూలు, మిటపల్లి, దుద్దెడ, హైస్కూలు కొండపాక, నంగునూరు, దుబ్బాక మున్నగునవి పాల్గొన్నవి.

స్థానిక హైయరు సెకండరీ హెడ్ మాస్టరు టోర్నమెంటు జనరల్ సెక్రటరీ శ్రీ శ్రీరాములుగారు తమ నివేదికను వినిపించినారు. తదుపరి బాస్కెట్‌బాల్ పోటీలు శ్రీ మోస్విగారు ప్రారంభించినారు. మునిసిపాల్టీ చైర్‌మన్, శ్రీ మల్లారెడ్డిగారు తమ తమ సంస్థలం నుండి రూ.300లు టోర్నమెంటు కమిటీకి విరాళముగా ఇచ్చినారు. సాయంకాలము శ్రీ కె. ఎల్లారెడ్డిగారు సాంస్కృతిక కార్యకలాపములకు ప్రారంభోత్సవం జరిపినారు. 6-12-53నాడు దుబ్బాక హైస్కూలు విద్యార్థుల "బలిదానం" నాటికను సిద్ధిపేట హైయరు సెకండరీ స్కూలు విద్యార్థులు "విచిత్రవేషధారణ", "లడక్ వీరులు" బుర్రకథను మరియు "స్వార్థ" నాటిక విచిత్రవేషధారణను కొండపాక హైస్కూలు విద్యార్థులు "దేశంకోసం" ప్రదర్శించినారు.

7-12-63 నాడు దుబ్బాక హైస్కూలు విద్యార్థులు "విజయపథం" బుర్రకథను సిద్ధిపేట హైయరు సెకండరీ స్కూలు విద్యార్థులు విచిత్రవేషధారణ "వీరకాపయ్య" నాటికను సిద్ధిపేట న్యూ హైస్కూలు విద్యార్థులు "లడకువీరులు" బుర్రకథను "పురుషోత్తముడు" అను నాటికమవంగునూరు హైస్కూలు విద్యార్థులు విచిత్రవేషధారణ "వీరకాపయ్య" నాటికను సిద్ధిపేట న్యూ హైస్కూలు విద్యార్థులు "లడకువీరులు" బుర్రకథను "పురుషోత్తముడు" అను నాటికమవంగునూరు హైస్కూలు విద్యార్థులు విచిత్రవేషధారణ "లడకువీరులు" అనే రెండు రోజులు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమములలో అత్యుత్సాహంతో పాల్గొని తమ కళాతృష్ణను చాటినారు. ప్రదర్శనములు చాలా బాగా సాగినవి.

8-12 63నాడు సాయంకాలము స్థానిక మెజిస్ట్రేటు శ్రీ టి. కృష్ణారావుగారు సభకు అధ్యక్షత వహించి విద్యార్థులను ఉత్సాహపరచి పోటీలలో ఉత్తీర్ణులయినవారికి బహుమతులందజేసినారు.

బిజ్నేపల్లి సమితి బడ్జెట్ అంచనాలు ఆమోదం

హైదరాబాద్, డిసెం 16

మహబూబ్‌నగర్ జిల్లా బిజినేపల్లి పంచాయతీసమితి సర్వసభ్యసమావేశం సమితి అధ్యక్షుడు శ్రీ వి. యస్. గౌడ్ అధ్యక్షతన ఈనెల 13న జరిగింది. ఈ సమావేశములో వాస్తవ ఆదాయవ్యయములను దృష్టిలోఉంచుకొని వర్తమాన సంవత్సరపు బడ్జెటులో సవరణలు, వచ్చే సంవత్సరపు ఆదాయవ్యయఅంచనాలు ఆమోదించబడినవి.

కొన్ని గ్రామపంచాయతీ కమిటీల బడ్జెటుఅంచనాల ఆమోదిస్తూ గ్రామాలలో పన్నుబకాయిలు ఈ మాసాంతములోగా వసూలు చేయవలయునని సమితిచేసిన సూచనకు అక్కడ ఉన్న పంచాయతీబోర్డు అధ్యక్షులంతా అంగీకరించారు.

అమెరికా అధ్యక్షుడుగా ఉంటూ అకస్మాత్తుగా ఒక హంతకుని తుపాకి గుండ్లకు గురియైన కెనడీ మృతికి సంతాపాన్ని తెలుపుతూ శ్రీ కె. జనార్దన్ రెడ్డి తెచ్చిన తీర్మానం అంగీకరించబడింది

బి.డి.ఓ. శ్రీకృష్ణమూర్తి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

జోర్డాన్ రాజు టెహరాన్ ప్రయాణం

బొంబాయి, డిసెం 16

భారత దేశంలో 13 రోజుల పర్యటనను పూర్తిగా చేసుకొని జోర్డాన్ ప్రధాని హుసేన్ నేడు టెహరాన్‌కు వెళ్ళిపోయారు.

భారత వ్యాపార రంగం అభివృద్ధి

అమెరికన్ వాణిజ్య వ్యవహారాల నిపుణుని ప్రశంస

బెంగుళూరు, డిసెం 16

ఇండియాలో యాజమాన్య సమస్యల విషయంలో కనపడుతున్న తీవ్ర ఆసక్తి, యాజమాన్య వ్యవహారాల శిక్షణలో కానవస్తున్న వివేకం చూచిన అమెరికన్ నిపుణుడు ఒకరు వీటిని గొప్పగా మెచ్చుకొన్నారు.

మిషిగన్ యూనివర్సిటీలో వ్యాపార నిర్వహణ, ఆర్థిక విషయాల ఆచార్యులు డాక్టర్ పాల్ డబ్ల్యు. మెక్‌క్రికెన్ ఇండియాలో ఈ పరిణామాలు తనను ఆనంద ఆశ్చర్యాలలో ముంచినవనీ, ఇండియా పురోగమనానికి, అభ్యుదయానికి ఇవిఎంతో తోడ్పడగలవనీ చెప్పారు.

యావత్తు ఆర్థిక పురోగమన రంగములోయాజమాన్యపుప్రాముఖ్యాన్ని ఆయన నొక్కి వక్కాణించారు. వ్యాపారం-ప్రయివేటు రంగంలో ఉన్నా ప్రభుత్వ రంగంలో ఉన్నా - ఎన్నో ఉత్తమ ఫలితాల నందించగలదనీ నిరంతరం పెరిగే ఆర్థిక వ్యవస్థలో అది ఒక అత్యవసరమైన అంగమనీ చెప్పారు. యాజమానం పకడ్బందీగానూ, అభ్యుదయకరంగానూ ఉన్నప్పుడే అది సాధ్యపడగలదన్నారాయన. అమెరికా, జపాన్, తదితర దేశాల అనుభవమే ఇందుకు తార్కాణమని అన్నారు ప్రొఫెసర్ మిక్‌క్రికెన్.

ఈ అమెరికన్ ప్రొఫెసరు గత కొలది వారాలలో ఇండియాలో పైదేటు పరిశ్రమల ప్రముఖులను ప్రభుత్వాధికారులను, విద్యావేత్తలను కలుసుకొన్నారు, మేనేజిమెంటు వ్యవహారాలపట్ల కానవస్తున్న ఆసక్తి, ఆ రంగంలో విస్తృతంగా జరుగుతున్న నిత్యనూతన పరిశోధనలు తనకెంతో నచ్చినవన్నారాయన.

ఇండియాలో నిర్వహించబడుతున్న యాజమాన్య విషయాలలో శిక్షణ కార్యక్రమాలు కూడా ఆసక్తికరంగా ఉన్నవన్నారా అమెరికన్ ఆచార్యులు. వివిధ సంస్థలలో నిర్వహించబడుతున్న రకరకాల శిక్షణ కార్యక్రమాలు కొత్తగా చూచిన వారికి ఆశ్చర్యం కలిగిస్తున్నవి. అయితే ఇట్టి శిక్షణ కార్యక్రమాలను విశ్వవిద్యాలయాలు నిర్వహించాలా లేక బయటి సంస్థలు కూడా నడిపించవచ్చునా అన్నసమస్య కాలక్రమేణా పరిష్కారమవుతుంది అన్నారాయన.

యాజమాన్య రంగంలో కానవస్తున్న ఆసక్తి విషయం అలా ఉంచి ఇండియాలో ఆర్థికాభివృద్ధికి పనికివచ్చేకొన్ని నిష్టమైన మూలాధారాలు ఉన్నవని ప్రొఫెసర్ మెక్‌క్రికెన్ చెప్పారు. ఇవి నిష్టమైనసృజనాత్మక శక్తి, జీవాశక్తి, ప్రజలలోనిఉత్పత్తి శక్తులు. ఈ ఆధారాలను సద్వినియోగం చేసుకోగలిగినట్లయితే - అధిక జనాభావంటి క్లిష్టసమస్యలు ఉన్నప్పటికీ-సత్ఫలితాలు సాధించవచ్చునన్నారాయన.

ఈ విషయంలో చరిత్ర, అనుభవాలు, ఆర్థిక ప్రగతికి తోడ్పడగల ఆధునిక పరిశోధనలు ఇండియావంటి దేశాలకు మంచి భవిష్యత్తును ఇవ్వగలవు. ఈ దేశంలో ప్రకృతి ఆధారాలకంటే ఇంతవరకు వినియోగించుకోబడని మానవ ఆధారాలు ఎంతో ఉపయోగకరమైనవని ప్రొఫెసర్ మిక్‌క్రికెన్ చెప్పారు. ఇందుకుజపాన్ అనుభవాన్ని ఆయనఉదాహరించారు.

ఇక్కడ బిజినెస్ మేనేజిమెంటు ఇన్‌స్టిట్యూటు నడుపుతున్న ఒక విద్వద్గోష్ఠిలో మాట్లాడుతూ ప్రొఫెసర్ మిక్‌క్రికెన్ పైమాటలు చెప్పారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన చైనా ప్రభుత్వం

న్యూఢిల్లీ, డిసెం 16

దక్షిణ చైనాలోని గ్రామస్థులు 1962వ సంవత్సరారంభం నుంచి తమ దేశ భవిష్యత్తును గురించి చెప్పేందుకు "పూచి" అనే యంత్ర సాధనాన్ని (గ్రహగమనం గమనించి తద్వారా దేశ భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పడానికి ఉపయోగపడే ఒకానొక యంత్ర సాధనంవంటిది) ఉపయోగిస్తున్నారనీ, ఇందులో కన్పించిన సూచనలనుబట్టి చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం మరో 7,000 రోజులకంటె ఎక్కువ కాలం (సుమారు1968వరకు) ఉండదని తెలుస్తున్నదని చైనాలో ఇటీవల పర్యటించివచ్చిన ప్రయాణీకుని కథనం.

ఈయన ఈ భవిష్యత్ సూచనను తాను నమ్మడం లేదనీ అయితే దీన్ని బట్టి ప్రభుత్వం పట్ల విశ్వాసంపూర్తిగా కోల్పోయిన చైనా ప్రజల ఆగ్రహావేశాలు, వారి హృదయాలలో రగిలి ఉన్న భావాలు వెల్లడి అవుతున్నాయనీ అన్నారు.

విజయవాడ పట్టణానికి 'బి' గ్రేడ్ హోదా ఇవ్వాలి

రైల్వే మజ్దూర్ సంఘం తీర్మానం

విజయవాడ, డిసెం 16

సదరన్ రైల్వే మజ్దూరు యూనియన్ విజయవాడ బ్రాంచి సర్వసభ్య సమావేశం యిటీవల ఇక్కడ శ్రీ ఎ. వి. కె. చైతన్య అధ్యక్షతన జరిగినది బ్రాంచి కార్యదర్శి శ్రీ కె. సూర్యనారాయణమూర్తి కార్యదర్శి నివేదిక చదివారు.

ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించబడినవి.

ఎ. ఐ. ఆర్. ఎఫ్.కు దక్షిణ రైల్వేలో అనుబంధ సంస్థగావుండి గుర్తింపునకు కావలసిన యోగ్యతలు వున్న మజ్దూరు యూనియన్‌కు గుర్తింపు యివ్వవలసినదిగా జనరల్ మేనేజరును కోరిరి.

విజయవాడ వర్తక వాణిజ్యరైల్వేల కేంద్రము గాన యిచ్చటకు యితర ప్రాంతముల నుండి వచ్చు జనాభా సుమారు లక్ష వుంటుందనీ అందుచే యిచ్చట ధరలు అధికముగా వుంటున్నవి. అదియునుగాక చుట్టు ప్రక్కల వున్న పోరంకి, పటమట, గుణదల, గొల్లపూడి, అజిత్‌నగరులు మొదలయినవి మునిసిపాలిటీకి బయటవున్నప్పటికీ అవిఅన్నియు విజయవాడ పోస్టాఫీసు జోనులో వున్నవి. గనుక యీ పట్టణమును "బి" గ్రేడు పట్టణముగా చేయవలెనని కేంద్రప్రభుత్వమును అభ్యర్థించిరి.

నిత్యావసరవస్తువుల ధరవరలు విపరీతముగా పెరుగుటచేత రెండవ వేతనాల సంఘము సిఫారసు ప్రకారము కరువుభత్యమును పెంచమని కేంద్రప్రభుత్వము వారిని కోరిరి.

ప్రస్తుతము మధ్య, దక్షిణ రైల్వేలు పరిపాలనాదృష్ట్యా పెద్దవిగా వున్నవి గనుక పరిపాలనా సౌలభ్యముదృష్ట్యా విజయవాడ, గుంతకల్లు, సికింద్రాబాద్, పోలాపూరు డివిజన్‌లతో సికింద్రాబాద్ కేంద్రముగా మధ్యప్రాచ్య రైల్వేమండలాన్ని యేర్పాటు చేయాలని కోరిరి.

సుప్రీంకోర్టు తీర్పుప్రకారం రైల్వే కోడ్‌లోని సెక్షను 148 (3, 4లో (3) క్రింద తీసివేయబడిన ఉద్యోగులందరిని వెంటనే ఉద్యోగములలోనికి తీసుకొనవలసినదిగా జనరల్ మేనేజరునికోరిరి.

ఈ క్రింది వారితో కొత్త కార్యవర్గములు ఎన్నుకొనబడినవి.

విజయవాడ హెడ్ క్వార్టర్సు బ్రాంచి శ్రీ ఎ. వి. కె. చైతన్య,అధ్యక్షులు శ్రీ సి. హెచ్. శ్రీహరిరావు కార్యదర్శి.

బ్రిటన్‌లో ఉక్కు పరిశ్రమ

లండన్, డిసెంబరు 16

బ్రిటన్ ఉక్కు, ఇనుము పరిశ్రమలో పరిశోధనలఖర్చు యిటీవలి సంవత్సరాలలో రెట్టింపు అయినది. సాలుకు పౌ. 25,00,000ల నుంచి పౌ. 60,00,000లకు పెరిగినది. అదే కాలంలో పరిశ్రమలో మొత్తం ఉత్పత్తి విలువ సాలుకు పౌ. 62,00,00,000ల నుంచి పౌ. 95,00,00,000లకు పెరిగినది.

శాస్త్రవైజ్ఞానిక, సాంకేతిక అంశములను ఒకదేశంనుంచి మరొక దేశం తెలుసుకునే అవకాశములు మిగతా పరిశ్రమలన్నింటికంటే యెక్కువగా ఉన్నవి. ఈ పరిశ్రమలలో వివిధ సంస

నేటి రాత్రి
ఫిలిమ్‌డమ్ సమర్పించు

* అకేల *

నిర్మాత, దర్శకుడు:
జె. బి.
సంగీతం: ఎస్. దత్తా.
తా: బాల్‌రాజ్ సహాని, సులోచన, లలితాపావర్, ధుమల్, సాధన చౌదరి, హనీఇరాని, ఖురాన్, మారుతి.

నారంగ్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
-అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

4వ సంయుక్త వారం
నసీర్ హుసేన్స్ సంగీతమయ చిత్రం:
ఫిర్ వొహీదిల్ లాయాహూఁ
(ఈస్టుమన్ కలర్)

తా: జాయ్‌ముఖర్జీ, ఆషాపారిఖ్.
రచన, నిర్మాణం. దర్శకత్వం:
నసీర్ హుసేన్.
సంగీతం: పాటలు:
ఒ. పి. నయ్యర్. మజ్రూ.
రాయల్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

38 వ..... వారం.....!
రాహత్



—నవ్రియా విడుదల.

14 వ సంయుక్త వారం
విఠల్ ప్రొడక్షన్స్:
గురువును మించిన శిష్యుడు
నిర్మాత దర్శకుడు:
బి. విఠలాచార్య.
సెలెక్టు రీగల్
బోలారం ఖైరతాబాద్
2-30, 6-00, 9-30 6-00, 9-30
ప్రభాత్-నిజామాబాద్
20-12-63 నుండి
విజయలక్ష్మి- అమీర్‌పేట్
సుభాష్- ముషీరాబాద్
—పూర్ణా విడుదల.

సహకార సంఘాల కార్పొరేషనుమరికొన్ని బాధ్యతలు స్వీకరించాలని

సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే సూచన

న్యూఢిల్లీ, డిసెం 16

కేంద్ర సమాజాభివృద్ధి, సహకార వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే సహకార సంఘాల కార్పొరేషను తృతీయ సమావేశంలో ప్రసంగిస్తూ దేశంలో సహకార ఉద్యమము బాగా వ్యాప్తి చెందడానికిగాను ఈ సంస్థ కేంద్ర మంత్రిత్వశాఖ నుంచి మరికొన్ని బాధ్యతలను, విధులను స్వీకరించాలనీ మంత్రిత్వశాఖలు శాశ్వతమైనవి కావనీ, ఈ సంస్థ అల్లికాగ సహకార సంఘాల ద్వారా పరిణామశీకా రచన, అభివృద్ధి సాధించే నిమిత్తము అధికార, అనధికారసభ్యులతో కూడిన శాశ్వత వ్యవస్థగా రూపొందవలసి ఉన్నదనీ అన్నారు.

ఈ సంస్థ పరిణామశీకా రచన, వివిధ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన విధులను ఇంకా ఎక్కువగా స్వీకరించడం జరిగితే ఈ మంత్రిత్వశాఖపని సులువు అవుతుందనీ అప్పుడు ఈ శాఖ వివిధ మంత్రిత్వశాఖలమధ్య సమన్వయ సాధనవంటి కొన్ని ప్రాతిపదిక బాధ్యతలను స్వీకరిస్తుందనీ కూడా కేంద్ర మంత్రి అన్నారు.

కేంద్ర ప్రభుత్వ పోత్సాహంతో ప్రారంభించిన పథకం క్రింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతానికి మొత్తం 200 టోకు సహకార సంఘాలు, 4000 హాడకంచారుల ప్రాథమిక సహకార సంఘాలనూ నెలకొల్పాలనే లక్ష్యము సాధింపబడగలదని తమకు పూర్తినమ్మకము కలదని శ్రీ ఎస్. కె. డే తెలియచేశారు.

ఆయన తమ ప్రసంగంలో మహారాష్ట్రవంటి కొన్ని రాష్ట్రాలలో సహకార ఉద్యమం విజయం సాధించి వ్యాప్తిచెందినప్పటికీ బీహారు, ఒరిస్సా, పశ్చిమ బెంగాలు, అస్సాం- ఈనాలు రాష్ట్రాలలో ఈ ఉద్యమ ప్రభావము కనిపించడంలేదని అన్నారు. ఒక్క ఒరిస్సాలో ఈ ఉద్యమం ప్రారంభించడము అంటూ జరిగింది కాని మిగతా మూడు రాష్ట్రాలలో పరిస్థితి అసంతృప్తికరంగా ఉన్నదని ఆయన తెలియచేశారు.

ఈ సహకార ఉద్యమం స్థితిగతులు ఎల్లా ఉన్నదీ పరిశీలించి, ఈ ఉద్యమానికి బలం చేకూర్చి దీన్ని కట్టుదిట్టంగా నిల్వహించడానికిగాను తీసుకోవలసిన వివిధ చర్యలను సూచించే నిమిత్తము సహకార సంఘాల కార్పొరేషను నిపుణులతో కూడిన పరిశీలన బృందాలను వివిధ రాష్ట్రాలకు పంపాలని కేంద్ర మంత్రి కోరారు.

—.....

శ్రీ డి. టి. వెంకటరెడ్డికి నగదు బహుమతి

హిందూస్థాన్ విమానాల కంపెనీ సాంకేతిక ఉద్యోగి

న్యూఢిల్లీ, డిసెం 16

రక్షణమంత్రిత్వశాఖ యాజమాన్యం క్రింద బెంగుళూరులో నిర్వహించబడుతున్న హిందుస్థాన్ విమానాల కంపెనీలో సూపర్‌వైజరుగా పనిచేస్తున్న శ్రీ డి.టి. వెంకటరెడ్డి ప్రదర్శించిన ప్రతిభాసామర్థ్యాల పరిగణనగా ఆ కంపెనీ శ్రీ రెడ్డికి 2,000 రూపాయల నగదు బహుమతిని బహూకరించింది. "ప్రతిభకు నగదు ప్రతిఫలం"అన్న పథకము క్రింద ఆ కంపెనీ పై బహుమతిని యిచ్చింది.

ఒక విమానము ఇంజను తాలూకు ఒక భాగం మరమ్మతుచేయవల్సి వచ్చినప్పుడల్లా లండన్‌లోని మెస్సర్సు రోల్సురాయిస్ కంపెనీకి పంపవలసి వస్తూవుండేది. ఒకసారి ఆ మరమ్మతు ఆ ఫ్యాక్టరీలోనే ఎందుకు చేయరాదన్న ఆలోచన శ్రీ రెడ్డికి కలిగింది. దానికి సంబంధించిన కొన్ని వివరాలు తెలియచేయవల్సిందిగా కంపెనీ మేనేజిమెంటువారు లండనులోని రోల్సు రాయిస్ సంస్థను కోరారు. పాతభాగాన్ని తీసి కొత్తది వేయాలని ఆ సంస్థ సలహా యిచ్చింది. శ్రీ రెడ్డి శ్రమచేసి యికముందు ఆ మరమ్మతు ఆ ఫ్యాక్టరీలోనే చేయడానికి వీలైన పద్ధతిని కనుగొన్నారు. శ్రీ రెడ్డి కనుగొన్న యీ పద్ధతివల్ల యిప్పటికి 30,000 రూపాయలు అదా అయాయి. ఇకముందు సాలుకు రు.60,000 అదా కాగలవు.

శ్రీ రెడ్డి 15 నెలల పాటు శ్రమచేసి ఆ పద్ధతిని కనుగొన్నారు. ఆ సూత్రాన్ని రోల్సురాయిస్ కంపెనీ సైతం మెచ్చుకొంది. ఆ భాగం మరమ్మతుకు శ్రీ రెడ్డి సూచించిన పద్ధతి మేరకు 70 రూపాయలు ఖర్చు అయింది. ఆ భాగం దిగుమతి చేసుకోవాలంటే రు. 400 ఖర్చు కాగలదు

సౌరమండల పరిశోధన

ఉత్తర ధ్రువంమీద బెలూన్‌ల ప్రయోగం

వాషింగ్టన్, డిసెంబరు 16

ఉత్తర ధ్రువంపైన చాలా ఎత్తున నుట్టు తిరగడానికి అమెరికా ప్రయోగించే బెలూనులలో మొదటి 20 బెలూనులను వచ్చే నెలలో ప్రయోగిస్తుంది. ఇవి అంతరిక్షంలోని నలుసులను గురించి, ఆర్కిటిక్ వాతావరణం గురించి సమాచారాలు సేకరిస్తాయి.

"అంతర్జాతీయ ప్రశాంత సౌర సంవత్సర కార్యక్రమం" సందర్భంగా తలపెట్టిన పరిశోధనలలో ఈ ప్రాజెక్టు ఒక భాగం. సౌరమండలం పీలైనంత ప్రశాంతంగా ఉండే 1964-65 సంవత్సరంలో సౌరమండలాన్ని గురించి, భూమిమీద దాని ప్రభావం గురించి పరిశోధించడానికి 54 దేశాలు పరస్పర సహకారంతో ఈ పరిశోధనలు జరుపుతున్నాయి.

సాటిలేని ఈ ప్రాజెక్టు నిర్వహణకు మిన్నెసోటా యూనివర్సిటీకి అమెరికన్ నేషనల్ సైన్సు ఫౌండేషను వారు ఈ వారం 393000 డాలర్లగ్రాంటు ఇచ్చారు. ఈ ప్రాజెక్టుకు పోసిబో (పోలాండ్ సర్కిలింగ్ బెలూన్ అబ్జర్వేషన్) అని పేరుపెట్టారు. అంతరిక్ష పదార్థ శాస్త్రవేత్త, బెలూన్‌ల ప్రయోగంలో అగ్రగామి అయిన డాక్టరు జాన్ వింక్లర్ ఈ ప్రాజెక్టును డైరెక్టు చేస్తారు.

వచ్చే రెండు సంవత్సరాల కాలంలో అలాస్కాలోని పాయింటు బారో పరిశోధనాలయంనుంచి 100.000 అడుగుల ఎత్తుకు 20 బెలూనులను వదలుతారు.

అవి గాలి ప్రవాహాలకు ఉత్తర ధ్రువంచుట్టూ తిరుగుతుంటాయి. ప్రతి బెలూనుకు శాస్త్ర సాధనాలు అమర్చబడి ఉంటాయి. ఆ సాధనాలు ఎగువ వాతావరణంలో ఎంతవేడి ఉన్నదీ చెబుతాయి. దానినిబట్టి ఆర్కిటిక్ ప్రాంతంలో గాలి ఎలా మారుతుందో తెలుసుకొన ప్రయత్నిస్తారు. ఉదాహరణకు, శీతాకాలంలో ఆర్కిటిక్ ఎగువ వాతావరణంలో అప్పుడప్పుడు అకస్మాత్తుగా హెచ్చరికలు వస్తూండడం శాస్త్రవేత్తలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆర్కిటిక్‌లోని గాలి ప్రభావం ప్రపంచంలో జనాభా ఉన్నచోట్ల గాలిమీద పడడం ఎలా జరుగుతున్నదో కనిపెట్టడం ఈ పరిశోధనల ప్రధాన లక్ష్యాలలో ఒకటి

పాయింట్ బారోలోను ఆర్కిటిక్‌లో ఉన్న వాతావరణ స్టేషనులోనుఉన్న రెండు రేడియో స్టేషనులు ఈ బెలూనుల గమనాన్ని కనిపెడుతుంటాయి.

—.....

మంత్రుల పర్యటన

ఆరోగ్య, వైద్యశాఖలమంత్రి శ్రీ ఎస్.ఆర్.వై శివరామప్రసాద్ డిసెంబరు 17వ తేదీన మచిలీపట్నంవెళ్తారు. మర్నాడు తెనాలిలో భరద్వాజ ఆయుర్వేద సహకార ఫార్మసీ యంత్రాగారము ప్రారంభోత్సవములో పాల్గొని ఆ సాయంత్రం విజయవాడ చేరుకుంటారు. డిశంబరు 20వ తేదీన ఆయన రాజధానికి తిరిగి వస్తారు.

రెవిన్యూశాఖామంత్రి శ్రీ మూకల రామచంద్రారెడ్డి డిసెంబరు 19 వ తేదీన ఖారులో హైదరాబాద్ నుండి కర్నూలుకు వెళ్తారు. మర్నాడు తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాలువ ఆయకట్టుదార్ల మహాసభకు పాల్గొంటారు బహిరంగ సభలో ఉపన్యసిస్తారు తరువాత ఆదోని వెళ్తారు. డిశంబరు 21వ తేదీన నంద్యాలలో కె.సి. కాల్వ ఆయకట్టుదార్ల మహాసభకు హాజరవుతారు. 22వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు,

ముఖ్యమంత్రి డా॥ ఎన్. సంజీవ రెడ్డి డిసెంబరు 23వ తేదీన హైదరాబాదునుండి మహబూబ్‌నగర్ వెళ్తారు అచ్చటినుండి కర్నూలు, శ్రీశైలంలకు వెళ్తారు శ్రీశైల దేవాలయాన్ని సందర్శించి, ప్రాజెక్టు పనులను తనిఖీ చేసి 24వ తేదీన గుంటూరు, తెనాలి, విజయవాడలకు వెళ్తారు. మరునాడు జగ్గయ్యపేటవెళ్ళి అచ్చటినుండి రాజధానికి తిరిగి వస్తారు.

ఎక్సైజు, మద్యనిషేధం, సాంఘిక సంక్షేమ శాఖలమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు డిసెంబరు 18వ తేదీన గవర్నరుతోపాటు మోటూరు పంచాయతి సమితిని సందర్శించి మర్నాడు రాజధానికి తిరిగి వస్తారు.

ప్రణాళికా, పంచాయతీ రాజ్ శాఖలమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి డిసెంబరు 18వ తేదీన ఉదయం 9 గం॥ లకు బోధన్‌కు బయలుదేరి వెళ్తారు. తిరిగి అదేరోజు రాత్రికి రాజధానికి చేరుకుంటారు.

దండకారణ్యంలో నెహ్రూ పర్యటన

న్యూఢిల్లీ, డిసెం 16

1964 జనవరి 12, 13 తేదీలలో ప్రధాన మంత్రి దండకారణ్యప్రాజెక్టు ప్రాంతంలో పర్యటిస్తారు.

మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో 30,000 చదరపు మైళ్ళ వైశాల్యము గల ఈ దండకారణ్య ప్రాజెక్టు ప్రాంతాన్ని ప్రధాన మంత్రి దర్శించటము యిదే మొదటిసారి.

తూర్పు పాకిస్థాన్ నుంచి వచ్చిన నిర్వాసులకూ, స్థానిక ప్రజలకూ పునరావాసము కల్పించటానికై ఈ దండకారణ్య ప్రాజెక్టును అభివృద్ధి పరుస్తున్నారు. తూర్పు పాకిస్థాన్ నుంచి తరలివచ్చిన సుమారు 7,400 నిర్వాసుల కుటుంబాలకు, యింతవరకు అక్కడ స్థిరనివాసము యేర్పాటు చేశారు.

ప్రధాన మంత్రి ఉమర్‌కోటీ, పరర్‌కోటీ అనే కొత్త నివాస ప్రాంతాలనుగూడా దర్శిస్తారు. ఈప్రాజెక్టు ప్రాంతాన్ని శుభ్రపరచి వ్యవసాయ యోగ్యం చేసిన తర్వాత ఈ రెండు నివాస స్థలాలు యేర్పాటయ్యాయి.

.....

సినిమా ఆపరేటర్ల పరీక్షల బోర్డు

హైదరాబాద్, డిసెం 16

సినిమా ఆపరేటర్ల పరీక్షలబోర్డును ఈ దిగువ సభ్యులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఇది 11-12-1963 తేదీనుండి అమలులోనికి వస్తుంది.

శ్రీ బి. ఎన్. రెడ్డి మ్రదాసు శ్రీ టి. అశ్వత్థ నారాయణ, ఆంధ్రప్రదేశ్ సినిమా ప్రదర్శకుల సంఘం ప్రతినిధి విజయవాడ, శ్రీ కె. పి. ప్రసాద్, విజయవాడ, శ్రీ రమేష్ చంద్రలోహితి సినిమా ప్రదర్శకుల సంఘం ప్రతినిధి హైదరాబాదు. ఈ పరీక్షల బోర్డుకు ప్రభుత్వ ప్రధాన ఎలక్ట్రికల్ ఇనస్పెక్టరు ఎక్స్‌అఫీషియో అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

.....

సినిమా పరిశ్రమ జాతీయతపై శ్రీశ్రీ మోజు

హైదరాబాద్, డిసెం 16

మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు నిన్న మధ్యాహ్నం విద్యార్థుల సమావేశంలోనూ, మొన్న సాయంత్రము సుల్తాన్ బజార్ వై.యం.ఐ.హాలులో విశాలాంధ్ర పబ్లికేషన్స్ ఆధ్వర్యాన ఏర్పాటైన సభలోనూ ప్రసంగిస్తూ సినిమా పరిశ్రమను వెంటనే జాతీయం చేయాలని సూచించారు. వీరు అనేక సినిమాలకు పాటలు, మాటలు సమకూర్చారు. ఈ పరిశ్రమను గుప్పిటిలో పెట్టుకొని గుత్త పెట్టుబడిదార్లు విపరీతముగా ధనార్జన చేస్తున్నారనీ, ఈ పరిశ్రమ జాతీయం చేసినవాడు "జానిసగా పనిచేయటానికి సిద్ధంగా ఉన్నాను" అని శ్రీశ్రీ అన్నారు.

ఆర్థిక సమానతలేని స్వాతంత్ర్యం సంపూర్ణ స్వాతంత్ర్యము కాదంటూ బ్యాంకులనుకూడా వెంటనే జాతీయం చేయాలని శ్రీశ్రీ అన్నారు.

1964లో కొత్త ప్రీమియం బహుమతి బాండులు

న్యూఢిల్లీ, డిసెం 16

ఇప్పుడు అమ్మకంలోవున్న ప్రీమియం బహుమతి బాండుల స్థానములో 1964 జనవరి 1వ తేదీనుంచి కొత్త ప్రీమియం బహుమతి బాండులు జారీ చేయబడతాయని భారత ప్రభుత్వము ప్రకటించింది.

1. విలువ, 2. వడ్డీమొత్తం, 3. లాటరీలసంఖ్య, బహుమతి సొమ్ము-వీటికి సంబంధించి కొత్త బాండులకూ, పాత బాండులకూ తేడా ఏమీ లేదు.

1965లో యీ కొత్త బాండుల లాటరీలు రెండు ఏర్పాటు చేస్తారు. అమ్ముడయిన వంద రూపాయల విలువైన బాండులలో ప్రతి కోటి రూపాయల విలువకూ ప్రతి లాటరీలోనూ 243బహుమతులిస్తారు అలాగే,అమ్ముడయిన 5 రూపాయల విలువయిన బాండ్లలో ప్రతికోటి రూపాయల విలువకూ ప్రతి లాటరీలోనూ 568 బహుమతులిస్తారు. కోటి రూపాయల విలువకుమించి బహుమతి బాండులు విక్రయించబడినప్పుడు బహుమతిమొత్తాన్ని ఆ దామాషాలో పెంచుతారు.

అయితే, బహుమతులివ్వడములో యిప్పుడు అమ్మకంలోవున్న బాండ్లకూ కొత్తగా, వచ్చేపటి నుంచి అమ్మే బాండ్లకూ ఒక ముఖ్యమైన తేడావుంది. ఇప్పటి బహుమతి బాండ్లలో అమ్మకం కాని బహుమతి బాండుకు బహుమతి లభిస్తే, ఆబహుమతిని ఆబాండు నెంబరు కన్న తక్కువ నెంబరుగల అమ్ముడయిన బాండుకు యిస్తారు. కాని,కొత్త పథకం క్రింద వచ్చే ఏటినుంచి విక్రయించబడే బహుమతి బాండ్ల విషయములో బహుమతిని పై విధంగా నిరయించరు. ఆ పథకం క్రింద బహుమతిని నిర్ణయించే విధమిది: అమ్ముడు కాని బాండుకు బహుమతి వచ్చిన పక్షములో, మళ్ళీ "డా" తీస్తారు, అలా అమ్ముడైన బాండుకు బహుమతి వచ్చే వరకూ "డా" తీస్తూనే వుంటారు.

ఈ కొత్త బాండులు వచ్చే ఏడాది జనవరి 1 నుంచి క్రింద పేర్కొన్న కార్యాలయాలలోవిక్రయించబడతాయి.

1. బొంబాయి (ఫోర్టు. బైకుల్లా, కలకత్తా, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు. నాగపూరులలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలు, 2, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలూ, దాని అనుబంధ బ్యాంకులూ, 3. నగదు వ్యాపారము పైన పేర్కొన్న బ్యాంకులద్వారా జరగని ప్రాంతాలలో (జమ్మూ-కాశ్మీరు రాష్ట్రంలో తప్ప) పోస్టు ఆఫీసులూ, సబ్ పోస్టాఫీసులు, 4. అన్ని హెడ్ పోస్టాఫీసులూ, సబ్‌పోస్టాఫీసులూను.

—.....

నల్లగొండ మున్సిపల్ వాటర్ సర్ప్లస్‌కు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాదు, డిసెం 16

నల్లగొండలోని "కంగర్ నది" వద్దగల నల్లగొండ మునిసిపల్ వాటర్ వర్క్సుకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేసే ప్రతిపాదనకు రు. 79,200 ఖర్చుతో విద్యుచ్ఛక్తిబోర్డు ఛీఫ్ ఇంజనీరు అనుమతించారు.

కృశ్చేవ్‌తో జాన్సన్ ప్రస్తుతం కలిసే ఆలోచన లేదు

వాషింగ్‌టన్, డిసెం 16

ప్రెసిడెంట్ జాన్సన్ మరియు సోవియట్ ప్రధాని నికితా కృశ్చేవ్ ప్రస్తుతంకలిసే కార్యక్రమం ఏదీలేదనీ అమెరికా విదేశ గవాఖ ఉప కార్యదర్శి శ్రీ జార్జి బాల్ తెలిపారు.

శ్రీ కృశ్చేవ్‌ను కలువడానికి ప్రెసిడెంట్ జాన్సన్ సదా సిద్ధంగావున్నారనీ, అంతేకాకుండా నిర్దిష్ట ఫలితాలు సాధించబడుతాయని భావించేపక్షంలో శిఖరాగ్ర సమావేశంలోకూడాఆయన పాల్గొనగలరని బాల్ చెప్పారు.

—.—

సమాచారశాఖ గంథాలయం

హైదరాబాదు, డిసెం 16

హైదరాబాదులోని సమాచార, పౌర సంబంధాల శాఖ గ్రంథాలయాన్ని పుస్తకాలను సరి చూచుకునే నిమిత్తం 1963 డిసెంబరు 16వ తేదీ నుంచి 31వ తేదీవరకు మూసి ఉంచుతారు. అయితే ఈ తేదీలలో సభ్యుల వద్దనుంచి పుస్తకాలను వాపసు తీసుకుంటారు. పుస్తకాలను వాపసు చేయవలసిదిగా సభ్యులకు విజ్ఞప్తి చేయబడుతున్నది.

లేఖలు

నగరంలో బస్సు ప్రయాణీకుల ఇబ్బంది

ఆర్యా!

నగరంలోతిరిగే ఆర్.టి.సి.బస్సులు ఎక్కడపడితే అక్కడ చెడిపోవడంవల్ల ప్రయాణీకులు ఇబ్బంది పడవలసివస్తున్నది. ఒక్కొక్క పరియాయం గంటల తరబడి బస్సులు ఉండవు. ప్రయాణీకులు ఎంతోసేపు నిరీక్షించిన తరువాత వచ్చే బస్ తీరాచెడిపోతే ఎంతో ఇబ్బందికి గురికావలసివస్తున్నది.

ఈనెల 12 వ తేదీ సాయంత్రం 5 గంటలనుండి 6 గంటలవరకు సికింద్రాబాదు నుండి బోరుబాగ్ వెళ్ళే బస్ 7వ నెంబర్ ఒక్కటైనసురాలేదు. చివరకు 6 గంటల తరువాత వచ్చిన 625 నెంబర్ బస్ ప్రయాణీకులు ఎక్కగానే డ్రైవర్ దిగి బ్యాటరీ చెడిపోయినదని తెలియజేశాడు.

ఇకముందు పదే పదే బస్సులు చెడిపోకుండా చూడవలయునని అధికారులను కోరుతున్నాను. ఇట్లు

హైదరాబాద్. ఏ. కె. వెంగళరావు.

—.—

పారిశ్రామిక వివాదం

హైదరాబాదు, డిసెం 16

హైదరాబాదులోని కోహినూరు గ్లాస్‌ఫ్యాక్టరీ (ప్రయివేటు) లిమిటెడ్ యజమానులకు - పనివారలకు మధ్య తలెత్తిన పారిశ్రామిక వివాదాన్ని తీర్చుకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి పంపించింది.

లఘుపరిశ్రమలకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ, డిసెం 16

దేశవ్యాప్తంగా లఘు పరిశ్రమల ప్రోత్సహించడమే ప్రభుత్వ విధానమని ఈ పరిశ్రమల ప్రతినిధులకు ప్రధాని నెహ్రూ తెలిపారు.

ప్రభుత్వం లఘు పరిశ్రమలకు అవసరమయిన ముడిసరుకులు విదేశీమారక రిజర్వు, ఆర్థిక సంపత్తిని సమకూర్చడానికయి సాయపడ్తులా తోడ్పడుతుందని గూడా ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

భారత లఘు పరిశ్రమల సంఘాల ఫెడరేషన్‌కు ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవము చేశారు.

—.—

రష్యాలో ఎరువుల ఉత్పత్తి పెరుగుదల

మాస్కో, డిశం 16

రష్యాలో రసాయనిక ఉత్పత్తి 1964-65 సంవత్సరంలో 36 శాతం పెరుగుతుంది. నేడు సుప్రీం సోవియట్‌కు సమర్పించిన ఒక పథకం ప్రకారం ఎరువుల ఉత్పత్తి, క్రిమి సంహారక రసాయనాల ఉత్పత్తి ఎక్కువకాగలవని తెలుస్తున్నది.

—.....—

బ్రిటిష్ సరకుల నౌకలో అగ్ని ప్రమాదం

బొంబాయి రేవులో సంఘటన

బొంబాయి, డిసెం 16

గతరాత్రి పొద్దుపోయిన తరువాత, బొంబాయి రేవులోఉన్న ఒక బ్రిటిష్ సరకుల నౌక "కెనరా"లో ఒక భాగములో అగ్ని ప్రమాదం సంభవించి కొంతసరకు పరకురామ్రపీతి అయింది. అగ్నినిర్వాపక దళాలు సంటాహుటీని జోక్యం కల్పించికొని పరిస్థితిఅదుపులో పెట్ట గలిగినవి. పర్షియన్ గల్ఫ్ రేవులనుండి కరాచి ద్వారా 4 రోజుల క్రితం బొంబాయి చేరిన ఈ నౌక రేపే జపాన్‌కు బయల్దేరనున్నది.

—.—

పరస్త్రీతో అక్రమ చెలిమికి కత్తిపోటు

హైదరాబాద్, డిసెం 16

గత శుక్రవారం రాజన్న అనునతడు జమ్ములమడుగు వెళ్ళాలని వెంపల్లిలో బస్ ఎక్కుతుండగా అబ్బన్నచిన అబ్బన్న అను వ్యక్తులు కత్తితో పొడిచారని తెలుస్తున్నది. రాజన్నకు వివాహితయైన ఒక స్త్రీతో అక్రమ సంబంధం వున్నట్లు అనుమానించి, నిందితులని చెప్పబడే వీరు ఈపని చేశారని భావిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

—.—

గోవా ఎం.పి. లకు లోకసభ స్వాగతం

న్యూఢిల్లీ, డిసెంబరు 16

గోవానుండి ఎన్నికయిన పీటర్ ఆల్వార్సు ఎం.పి. మిత్రులకు లోకసభ నేడు స్వాగతంచెప్పింది. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఈ ఇద్దరు సభ్యులను లోకసభకు పరిచయంచేశారు.

చౌ పర్యటనలో విశేషమేమీలేదు: బాల్ వ్యాఖ్య

వాషింగ్‌టన్, డిసెం 16

ఈజిప్టు మరియు యితర ఆఫ్రికా దేశాలలో చైనాప్రధాని చౌఎన్‌లై పర్యటనకు పెద్ద ప్రాముఖ్యం ఉన్నట్లు తాను భావించడంలేదని అమెరికా విదేశాంగ శాఖ ఉప కార్యదర్శి శ్రీ జార్జి బాల్ అన్నారు.

—.—

మెసర్స్ కల్యసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

నెం. 41412 (42232)

హైదరాబాద్, డిసెంబరు 16

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలాకులుబియ్యం	56-00 68-00
గుజ్జలు	58-00 70-00
19 నెంబర్లు	56-00 65-00
దొడ్డుబియ్యం	54-00 59-00
బసంగి	58-00 54-50
వానకరాంలు	60-00 66-00
బంగారు తీగెలు	70-00 80-00
గొట్టెబియ్యం	49-00 54-00
24 నెంబర్లు	76-00 78-00
ఎస్.కె.కె. బియ్యం	73-00 75-00
కొత్త సాంబర్లు	61-00 68-00
పాతసాంబర్లు	70-00 83-00
కుసుమబియ్యం	65-00 67-00
పచ్చజొన్నలు	32-00 33-00
చట్టిజొన్నలు	80-00 87-00
తెల్లజొన్నలు	40-00 46-00
పసుపు	156-00 175-00
కందులుపెద్దవి	70-00 76-00
కందులుచిన్నవి	60-00 68-00
మినుములు	58-00 65-00
సెనగలు	55-00 57-00
పెసలు	58-00 61-00
ఉలవలు	28-00 29-00
బెల్లం	70-00 80-00
మిరపకాయలు	120-00 200-00
చింతపండు	45-00 85-00
పుల్లిగడ్డ	21-00 29-00
యెల్లిగడ్డ	80-00 95-00
తెల్లనువ్వులు	85-00 110-00
ఆముదాలు	59-00 60-00
ధనియాలు	60-00 70-00
కుసుమలు	46-00 48-00
ఇలాతిపల్కు-పెద్దది	98-00 99-00
ఇలాతిపల్కు- సం॥1కి	60-00 70-00
బన్సిగోధుమలు	53-00 65-00
శర్‌బతిగోధుమలు	50-00 57-00
కందిపప్పు పెద్దది	95-00 99-00
కందిపప్పు చిన్నది	85-00 91-00
సెనగపప్పు	63-00 66-00
మినుపపప్పు	80-00 83-00
పెసరపప్పు	75-00 78-00
పల్కునూనె 10కిలో కల్నిపిండి	
పత్తిగింజలు	

[మొదటిపేజీ తరువాయి]

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాపించబడింది. ఈ కేంద్రానికి కావలసిన సిబ్బంది (డాక్టరు, కంపౌండరు, హెల్తు విజిటర్, మిడ్‌వైఫులు మొ॥) నియామకం జరిగినప్పటికీ ఇప్పటికింకా ఎవరు గూడా ముత్తారానికి వచ్చి పనిచేస్తూన్నట్లు కానరాదు. యింతకుపూర్వం నియమితులయిన డాక్టరు ఉన్నత శిక్షణకై అమెరికా వెళ్లారు. కాని తరువాత మంథెన హాస్పిటల్‌లోని డాక్టరును, ఈ కేంద్రానికి ఇన్చార్జిగా పేయడం జరిగింది. సమితి అధికారులపట్టుదల మూలాన ఈ కేంద్రానికి డాక్టరు కావలెనని పట్టుపడే వారికి తెచ్చిన ఫలితంగా కొత్తడాక్టరును నియమించకముందున అసుపత్రిలో పనిచేస్తూన్న వారిని యిక్కడికి బదిలీ చేయడము జరిగింది. కాని ఈ కేంద్రానికి డాక్టరు వచ్చే అదృష్టం యింకా పట్టలేదు.

ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం

ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భవన నిర్మాణంకొరకు ప్రజల కన్ట్రిబ్యూషన్ కాక. ప్రభుత్వంకొంత డబ్బును విడుదల చేసినట్లైతే ఫలితంగా, ఈ కేంద్రానికి కావలసిన భవనాలను నిర్మించే కార్యక్రమం అమలు జరుగనున్నది. ఈ మాసం 17 వ తేదీన. రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈ భవనాల శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తున్నది. ఈ సందర్భములో రాష్ట్ర న్యాయ, సమాచార శాఖా మంత్రి శ్రీ పి. వి. నర్సింహారావు కూడా తమ నియోజకవర్గంలో పర్యటిస్తూ ఈ ఆరోగ్య కేంద్రాన్ని కూడా దర్శించనున్నారని తెలిసింది.

మంథెనలో రోడ్లదురవస్థ

ఇక్కడ మున్సిపాలిటీ ఉన్నప్పటికీ వీధులలో పారిశుద్ధ్యస్థితి చాలా శోచనీయముగా ఉన్నది. వర్షాకాలంలో బురద మూలముగామ,మిగిలిన కాలాలలో దుమ్ములవలనను, గోతులు మురికి గుంటలు పెంటపోగులవల్ల ప్రజలకు చాలా బాధ కలుగుతూన్నది. మునిసిపాలిటీ అధికారులు శ్రద్ధవహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

సైకిళ్లుగానీ, మోటార్లుగానీ బండ్లుగానీ పోవునపుడు రాకపోకలకు ఇబ్బంది కలుగుతూన్నది.

నేటి రాత్రి
యుగ్ ఛాయాస్:
హాలిడే ఇన్ బాంబే

తా: శశికపూర్, విజయచౌదరి, రాజేంద్రనాథ్, ధుమల్.
దర్శకత్వం: సంగీతం:
పి.ఎల్. సంతోష్. ఎస్. దత్తా.
అశోక్ మనోహర్
హైదరాబాద్. సికింద్రాబాద్
ఆటలు; 3-30, 6-30, 9-30
-మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్.

అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్
తిరస్కరింపబడిన దుష్పరిణామం
అర్జునిపాలిట మహాశాపం
అదృశ్